మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

గుంటూరు - బుధవారం 14 అక్టోబర్ 2026 ‖ సంపుటి: 10 ‖ సంచిక: 280 ‖ పేజీలు: 8+4 ‖ వెల రూ.5

GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

50 సార్లు ఫేలయ్యిండు.. ఆఖరికి సాధించిండు

2

కొత్త కోడలికి 25 రకాల బతుకమ్మల వాయినం

2

ఆంధ్ర గడ్డపై దళపతి

ప్రజల అభిమానానికి కృతజ్ఞతలు

తెలుగులో ప్రసంగం ప్రారంభించిన తమిళనాడు సీఎం విజయ్

విజయవాడ ఉత్సవ్ 2.0కు ప్రత్యేక ఆకర్షణగా ఏపీ సీఎం చంద్రబాబు, తమిళనాడు సీఎం విజయ్

2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలవడం ఖాయం: సీఎం చంద్రబాబు

దక్షిణాది రాష్ట్రాల మధ్య భాష వేరైనా సంస్కృతి, సంప్రదాయాలు ఒక్కటే: ఎంపీ కేశినేని శివనాథ్

విజయవాడ, మనం బ్యూరోచీఫ్: కృష్ణమ్మ పరవళ్లు తొక్కే పున్నమి ఘాట్ వేదికగా జరుగుతున్న విజయవాడ ఉత్సవ్ 2.0 వేడుకలకు మంగళవారం ప్రత్యేక కళ సంతరించుకుంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తమిళనాడు ముఖ్యమంత్రి దళపతి విజయ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఉత్సవాలకు మరింత

...మిగతా 2లో

గోదావరి-కావేరి నదుల అనుసంధానం

తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ ఉండవల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడితో భేటీ అయ్యారు. ఇరు రాష్ట్రాల మధ్య జల సంబంధాలు, తెలుగు గంగ నీటి విడుదల మరియు గోదావరి-కావేరి నదుల అనుసంధానంపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు.

అమరావతి, మనం ప్రత్యేక ప్రతినిధి: విజయవాడ ఉత్సవ్లో పాల్గొనేందుకు విజయవాడ వచ్చిన తమిళనాడు ముఖ్యమంత్రి సి జోసెఫ్ విజయ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. మంగళవారం క్యాంప్ ఆఫీసుకు వచ్చిన సీఎం విజయ్కు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ఇరువురు ముఖ్యమంత్రులు పలు అంశాలపై అధికారులతో కలిసి చర్చించారు. ప్రధానంగా గోదావరి-కావేరి నదుల అనుసంధానం ఆవశ్యకతను సీఎం చంద్రబాబు సమావేశంలో వివరించారు. నదుల అనుసంధానం

...మిగతా 2లో

3వ రోజు

అన్నపూర్ణా దేవిగా దుర్గమ్మ

విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మూడవ రోజైన మంగళవారం కనకదుర్గమ్మ అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. తెల్లవారుజాము నుంచే అమ్మవారిని భక్తులు భారీ సంఖ్యలో దర్శించుకున్నారు. ఈ స్వరూపంలో ఉన్న అమ్మవారిని దర్శించుకుంటే అన్నదానం చేసిన పుణ్యఫలం దక్కుతుందని, తమ ఇళ్లలో అన్నానికి లోటు ఉండదని భక్తుల ప్రగాఢ విశ్వాసం. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు బారులు తీరడంతో ఇంద్రకీలాద్రి పరిసరాలు పండుగ శోభతో కళకళలాడుతున్నాయి.

2

అమ్మవారి అనుగ్రహంతోనే అంతరంగ పరివర్తన

శరీరంలోని ఏడు ప్రధాన అవయవాల ఆరోగ్యంపై సంకల్పం చేయాలి

కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూనే మహాశక్తి యాగంలో భాగస్వాములు కావాలి

అష్టమి నాడు సహస్ర కుండాత్మక నవశక్తి హోమం, ఐశ్వర్య దీప పూజ

భక్తులకు పరిపూర్ణానంద స్వామి పిలుపు

మూడో రోజు ఘనంగా మహాశక్తి యాగం

విజయవాడ ఉత్సవ్ 2026కు కర్ణాటక సీఎం డి.కె. శివకుమార్కు ఆహ్వానించిన ఎంపీ లావు

నరసరావుపేట, అక్టోబర్ 13 (మనం న్యూస్ ప్రతినిధి): కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ని,ఢిల్లీ లోని కర్ణాటక భవన్ లో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, కలిసి, విజయవాడ ఉత్సవ్ 2026కు ఆహ్వానించినట్లు తెలియచేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, వారసత్వ వైభవాన్ని చాటిచెప్పడమే విజయవాడ ఉత్సవ్ 2026 ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ ఉత్సవంలో కర్ణాటక ముఖ్యమంత్రి పాల్గొనడం ద్వారా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల ప్రజల మధ్య స్నేహపూర్వక అనుబంధాలను పెంపొందించడంతో పాటు, సాంస్కృతిక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

అమరావతి క్వాంటం వ్యాలీ ట్విన్ టవర్స్‌కు శంకుస్థాపన చేసిన మంత్రి

అమరావతి, అక్టోబర్ 23 (మనం న్యూస్): ఉద్దండరాయనిపాలెంలోని క్వాంటం వ్యాలీలో ట్విన్ టవర్స్ కు మంత్రి నారాయణ శంకుస్థాపన చేశారు.మొత్తం 37,48,847 చ. అ. విస్తీర్ణంలో ఖీ1,ఖీ2 టవర్స్ నిర్మాణం జరుగుతుందన్నారు. లేటెస్ట్ టెక్నాలజీ, రీసెర్చ్, ఆవిష్కరణలు, రెడీ టు ఫ్యూచర్ వర్క్ స్పేస్ లు ట్విన్ టవర్స్ లో ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. 50 ఎకరాల క్వాంటం వ్యాలీ లోని 11 ఎకరాల్లో రెండు టవర్స్ కు మంత్రి నారాయణ శంకుస్థాపన చేశారు. మొత్తం 8టవర్ల నిర్మాణం క్వాంటం వ్యాలీలో వస్తాయన్నారు. తాజాగా శంకుస్థాపన చేసిన ట్విన్ టవర్లు పూర్తయితే 25వేల మంది పనిచేస్తారు బహుళ ఆప్షన్లు ఒకేసారి తీసుకుని పనిచేయటమే క్వాంటం కంప్యూటర్ ప్రత్యేకత అన్నారు. రక్షణ, వైద్య, బ్యాంకింగ్, ప్రకృతి వైపరీత్యాల్లో నష్ట నివారణ రంగాల్లో వీటి పాత్ర ఎంతో కీలకం అన్నారు. అనుకున్న సమయానికి నిర్మాణాలు పూర్తి చేసి ఉద్యోగాలు కల్పిస్తామన్నాడు. ప్రపంచంలోనే అత్యుత్తమ సాంకేతికతో ఇక్కడి నిర్మాణాలు జరుగుతున్నాయనీ మంత్రి నారాయణ తెలిపారు.

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రూబీ జూబ్లీ వేడుకలకు ఉపరాష్ట్రపతి సీపీ రాధా కృష్ణన్ హాజరు

ఉపరాష్ట్రపతి హాజరుపై వీసీ డా. పి. చంద్రశేఖర్ వెల్లడి

విజయవాడ, అక్టోబర్,13,(మనం ప్రతినిధి): డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం (డా. ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్) రూబీ జూబ్లీ వేడుకలకు

...మిగతా 2లో

రాష్ట్రపతి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

గన్నవరపరం, అక్టోబరు 13(మనం న్యూస్): భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ నెల 14, 15 తేదీల్లో విజయవాడలో పర్యటించనున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడుతో కలిసి రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పర్యటనకు

...మిగతా 2లో

శ్రీశైలం ప్రాజెక్టుకు వరల్డ్ బుక్‌ఆఫ్

రికార్డుల్లో చోటు

రెండు తెలుగు రాష్ట్రాలకు శ్రీశైలం ప్రాజెక్టు గర్వకారణం

ఇంజినీరింగ్ పటిష్ఠత, విద్యుత్ ఉత్పత్తి, బహుముఖ ప్రయోజనాలకు గుర్తింపు

సీఎం చంద్రబాబు ముందుచూపుతో అందుబాటులోకి పట్టిసీమ ప్రాజెక్టు

ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

అమరావతి,అక్టోబర్13 (మనం ప్రత్యేక ప్రతినిధి): శ్రీశైలం ప్రాజెక్టుకు వరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ చోటు దక్కడం తెలుగు రాష్ట్రాల ప్రజలకు గర్వకారణమని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. డ్యామ్ నిర్మాణ పటిష్ఠత, జలవిద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం, సాగు, తాగు నీటి అవసరాలకు అందిస్తున్న

...మిగతా 2లో

స్థానిక సమరంపై జగన్ సుదీర్ఘ కసరత్తు

- **అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల సన్నద్ధతపై చర్చలు**
- **పార్టీ రీజినల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు, పార్లమెంటు అబ్జర్వర్లతో విస్తృత చర్చలు**

2

స్టార్ లింక్‌కు అనుమతులు

నిలిపేయండి

కేంద్రానికి స్వదేశీ జాగరణ్ మంచ్ విజ్ఞప్తి

ఢిల్లీ, అక్టోబర్ 13: దేశంలో స్టార్ లింక్ బ్రాడ్ బ్యాండ్ సేవలను ప్రారంభించేందుకు అవసరమైన అనుమతులను నిలిపివేయాలని ఆరెస్సెస్ అనుబంధ సంస్థ స్వదేశీ జాగరణ్ మంచ్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. అనుమతుల జాప్యం విషయంలో భారత ప్రభుత్వంపై,

...మిగతా 2లో

లద్దాఖ్‌పై చైనా వ్యాఖ్యలను

తిప్పికొట్టిన భారత్

ఢిల్లీ, అక్టోబర్ 13: లద్దాఖ్ లోని 28 వ్యూహాత్మక ప్రాంతాలు, భాగోళిక ప్రదేశాలకు ప్రామాణిక పేర్లను ఖరారు చేస్తూ భారత్ తీసుకున్న నిర్ణయాన్ని చైనా వ్యతిరేకించింది. ఆ ప్రాంతాలు తమవేనని వాదించింది. అయితే, చైనా వ్యాఖ్యలను భారత్ తిప్పికొట్టింది. లద్దాఖ్ తమ దేశంలో అంతర్భాగమని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జయస్వాల్ స్పష్టం చేశారు. లద్దాఖ్ కేంద్రపాలిత ప్రాంతాన్ని తమ దేశం ఎప్పుడూ గుర్తించలేదని చైనా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి మావో నింగ్ ఓ మీడియా సమావేశంలో పేర్కొన్నారు. లద్దాఖ్లోని ప్రాంతాలకు పేర్లు పెట్టడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. అయితే, చైనా అభ్యంతరాలను భారత్ ఖండించింది. లద్దాఖ్ అనేది భారత్ లో అంతర్భాగమని, ఆ దేశం ఎంతగా వాదించినా.. ఈ వాస్తవాన్ని మార్చలేదని పేర్కొంది. 'సర్వే ఆఫ్ ఇండియా' మ్యాప్ ఆధారంగా లద్దాఖ్ లోని ప్రదేశాలను కచ్చితంగా గుర్తించేందుకు, ప్రజల్లో వాటిపై అవగాహనను పెంపొందించేందుకు వీలుగా పేర్లు పెట్టినట్లు రణధీర్ ఓ ప్రకటనలో తెలిపారు.

ఐసీసీపై ట్రంప్ వ్యాఖ్యలు

అత్యంత క్రూరమైనవి

నోబెల్ శాంతి బహుమతి విజేత నవీ పిళ్లై

దహేగ్, అక్టోబర్ 13: అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసీసీ)పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ చేసిన ప్రతికూల వ్యాఖ్యలను నోబెల్ శాంతి బహుమతి విజేత నవీ పిళ్లై ఖండించారు. ట్రంప్ వ్యాఖ్యలు పూర్తిగా చట్టవిరుద్ధమైనవని, అత్యంత క్రూరమైనవని ఆమె అన్నారు. ప్రపంచ దేశాలు అంతర్జాతీయ క్రిమినల్ కోర్టును, అంతర్జాతీయ న్యాయ వ్యవస్థను రక్షించుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. పిళ్లైకు నోబెల్ శాంతి బహుమతి ప్రకటించిన కొన్ని గంటల్లోనే ఆమె పనిచేసిన అంతర్జాతీయ క్రిమినల్ కోర్టుపై అమెరికా ఆంక్షలు ప్రకటించింది. అమెరికాకు అత్యంత ఆప్త మిత్ర దేశమైన ఇజ్రాయెల్ మారణహోమానికి పాల్పడిందని పేర్కొంటూ ఆ దేశ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు అరెస్టుకు గతంలో ఐసీసీ వారెంట్లు జారీ చేసింది. ఈ నేపథ్యంలో నోబెల్ శాంతి బహుమతి కోసం ప్రయత్నించి భంగపడిన ట్రంప్ ఆ బహుమతి ఐసీసీకి

...మిగతా 2లో

చివరి నిమిషంలో ప్రశ్నపత్రం తయారీతో

పేపర్ లీకేజీలను అరికట్టొచ్చు

ఏఐతో గంటల్లోనే క్వశ్చన్ పేపర్ తయారు చేయొచ్చు

పరీక్షల సంస్కరణలపై ఏర్పాటైన టాస్క్ ఫోర్స్ చీఫ్ నందన్ నీలేకని



ఢిల్లీ, అక్టోబర్ 13: ప్రశ్నపత్రాల లీకేజీ కట్టడిపై ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు, పరీక్షల సంస్కరణలపై ఏర్పాటైన టాస్క్ఫోర్స్కు నేతృత్వం వహిస్తున్న నందన్ నీలేకని కీలక వ్యాఖ్యలు చేశారు. ముందుగానే తయారు చేసిన పేపర్ కు బదులు.. ఒక పెద్ద క్వశ్చన్ బ్యాంక్ నుంచి చివరి నిమిషంలో ప్రశ్నపత్రాన్ని రూపొందించడమనేది ఈ సమస్యను అరికట్టేందుకు ఒక మార్గమని చెప్పారు. ఢిల్లీలో 'బ్లూమ్ బర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్ 2026' కార్యక్రమంలో ఆయన ఈమేరకు ప్రసంగించారు. పరీక్ష జరిగే రోజే కృత్రిమ మేధతో పరీక్ష పత్రాన్ని రూపొందించగలమా? అని అడగ్గా.. ఆయన అవునని సమాధానమిచ్చారు. అసలు ఈ సమస్య

...మిగతా 2లో

ఆంధ్ర గడ్డపై దళపతి

(మొదటి పేజీ తరువాయి)

ఉత్సాహాన్ని తీసుకొచ్చారు. విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వివిధ కళారూపాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, కళాకారుల ప్రతిభతో పున్నమి ఘాట్ సందడిగా మారింది. ముఖ్యమంత్రులు ఇద్దరూ ఒకే వేదికపైకి రావడంతో అభిమానులు, ప్రజల్లో ఉత్సాహం నెలకొంది. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్కు విజయవాడ ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఆయన ప్రసంగం కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూశారు.

తమిళనాడు సీఎం దళపతి విజయ్ మాట్లాడుతూ..

అందరికీ నమస్కారం అంటూ తెలుగులో తన ప్రసంగాన్ని ప్రారంభించిన తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్, విజయవాడ ఉత్సవ్లో పాల్గొనడం, నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రజల మధ్యకు రావడం తనకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. తనకు ఆహ్వానం పలికి, అపారమైన అభిమానాన్ని చూపించిన విజయవాడ ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో నదుల అనుసంధానంపై చర్చించేందుకు విజయవాడకు రావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. విజయవాడ ప్రజలు చూపించిన ఆదరణ, అభిమానానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. థాంక్యూ విజయవాడ.. మీ అభిమానానికి, నన్ను ఆహ్వానించినందుకు ధన్యవాదాలు అంటూ తన ప్రసంగాన్ని ముగించారు.

సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..

విజయవాడ ఉత్సవ్కు తమిళనాడు ముఖ్యమంత్రి దళపతి విజయ్ రావడం ఎంతో సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాజకీయాల్లోకి వచ్చిన కొద్ది కాలంలోనే పార్టీని స్థాపించి, ముఖ్యమంత్రి స్థాయికి ఎదగడం విజయ్ సాధించిన విజయమని పేర్కొన్నారు. రాష్ట్రాలు వేరైనా తమ అభిమతం ఒక్కటేనని, ఆంధ్రప్రదేశ్తో పాటు తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలు కూడా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో ఏదైనా సాధించవచ్చని విశ్వాసం వ్యక్తం చేశారు. కృష్ణా, గోదావరి నదుల అనుసంధానంతో పాటు భవిష్యత్తులో గోదావరి, కృష్ణా, పెన్నా, తుంగభద్ర, కావేరి ఐదు నదులను అనుసంధానం చేసే లక్ష్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ మహత్తర లక్ష్య సాధనకు కనకదుర్గమ్మ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు. 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. విజయవాడ ఉత్సవ్కు దళపతి విజయ్ రావడం కొత్త ఉత్సాహాన్ని ఇచ్చిందని, శారీరక పరిమితులు ప్రతిభకు అడ్డంకి కావని కళాకారులు తమ ప్రదర్శనల ద్వారా నిరూపించారని ప్రశంసించారు. ఉత్సవాల్లో నిర్వహించిన కళా ప్రదర్శనలు అద్భుతంగా ఆకట్టుకున్నాయని, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం, నాలెడ్జ్తో పాటు ఆధ్యాత్మికత కూడా సమాజానికి అవసరమని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఇటువంటి సాంస్కృతిక, ఆధ్యాత్మిక ఉత్సవాల ద్వారా ప్రజల్లో ఆధ్యాత్మిక భావన మరింత పెరుగుతుందని, విజయవాడ ఉత్సవ్తో పాటు ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ..

దక్షిణాది రాష్ట్రాల్లో భాషలు వేరైనా సాంస్కృతిక మూలాలు, సంప్రదాయాలు ప్రజలను కలిపి ఉంచుతున్నాయని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడ ఉత్సవ్ 2.0కు తమిళనాడు ముఖ్యమంత్రి దళపతి విజయ్ రావడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు.

దార్శనికత కలిగిన నాయకుడు చంద్రబాబు నాయుడు నదుల అనుసంధానానికి ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. గోదావరి, కృష్ణా నదుల అనుసంధానంతో పాటు దేశవ్యాప్తంగా నదుల అనుసంధానానికి దిశానిర్దేశం చేస్తున్న నాయకుడిగా చంద్రబాబు నాయుడిని అభివర్ణించారు.

ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఒకే వేదికపై పాల్గొని విజయవాడ ప్రజల్లో ఉత్సాహాన్ని నింపడం ఆనందంగా ఉందని, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రులిద్దరికీ కృతజ్ఞతలు తెలిపారు.

విజయవాడ ఉత్సవ్ 2.0 ద్వారా నగర సాంస్కృతిక వైభవాన్ని, ఆధ్యాత్మిక విశిష్టతను, కళాకారుల ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పే ప్రయత్నం కొనసాగుతోందని ఈ కార్యక్రమం మరోసారి చాటిచెప్పింది.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బోండా ఉమ, వెనిగండ్ల రాము, ఎమ్మెల్సీ వల్లరామయ్య, కార్పొరేషన్ చైర్మన్లు పట్టాభి, తేజస్వి, టిడిపి పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి బుద్ధ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

గోదావరి–కావేరి నదుల అనుసంధానం

(మొదటి పేజీ తరువాయి)

కరువుకు శాశ్వత పరిష్కారంగా అభివర్ణించారు. మరోవైపు తెలుగు గంగ ద్వారా చెన్నైకు మరింతగా తాగునీరు విడుదల చేయాలని సీఎం విజయ్ కోరారు. ఈ ఏడాది ఎల్నినో ప్రభావంతో కృష్ణా జలాలు తగ్గడం, తీవ్రమైన నీటి ఎద్దడి నెలకొన్నప్పటికీ చెన్నయ్ దాహార్తి తీర్చే విషయంలో ఏపీ ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఇప్పటికే 4.08 టీఎంసీల నీటిని చెన్నై నగరానికి విడుదల చేసినట్టు సీఎం చంద్రబాబు చెప్పారు. నీటి లభ్యత, అవసరాలకు అనుగుణంగా మరికొంత నీటిని విడుదల చేయడంపైనా ఆలోచన చేస్తామని చెప్పారు.

రాష్ట్రపతి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించి వివిధ శాఖలకు కేటాయించిన విధులను, ఇప్పటివరకు చేపట్టిన ఏర్పాట్ల పురోగతిని ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రపతి పర్యటన సందర్భంగా విమానాశ్రయంలో రాకపోకలకు సంబంధించి ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. రాష్ట్రపతి పర్యటనకు సంబంధించిన భద్రతా ప్రోటోకాల్ను కచ్చితంగా పాటించాలని, అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్రపతి పర్యటన సజావుగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, విధుల నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యానికి తావివ్వకూడదని జిల్లా కలెక్టర్ సూచించారు. సమావేశంలో సహాయ కలెక్టర్ నమ్రత అగర్వాల్, విమానాశ్రయ సిఎస్ఓ కే ధర్మేంద్ర, ఎయిర్పోర్ట్ డైరెక్టర్ కె లక్ష్మీకాంతరెడ్డి, గుడివాడ ఆర్డీవో జి బాలసుబ్రమణ్యం, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్టార్ లింక్కు అనుమతులు

నిలిపేయండి

(మొదటి పేజీ తరువాయి)

వ్యాపారులపై సార్ లింక్ అధిపతి ఎలాన్ మస్క్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించింది. మస్క్ వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని స్వదేశీ జాగరణ్ మంచ్ జాతీయ కో-కన్వీనర్ అశ్వినీ మహాజన్ తప్పుబట్టారు. జాతీయ భద్రతకు సంబంధించిన ఆందోళనలను కారణంగా చూపుతూ స్టార్ లింక్ ను నిరోధించే హక్కు భారత్ కు ఉందని మహాజన్ పేర్కొన్నారు. తద్వారా అమెరికా వంటి వాణిజ్య భాగస్వాములకు సైతం ఒక సందేశం పంపొచ్చని అభిప్రాయపడ్డారు. స్టార్లింక్ సేవలు కమర్షియల్ సేవల ప్రారంభానికి మస్క్ అనుమతులు మాత్రమే కోరారని, భారత ప్రభుత్వం దాన్ని ఆమోదించడం గానీ, తిరస్కరించడం గానీ చేయలేదని పేర్కొన్నారు. అనుమతుల జాప్యంపై ఆరా తీయాలే తప్ప... భారత ప్రభుత్వం, వ్యాపారులు లక్ష్యంగా విమర్శలు చేయడం తగదని అభిప్రాయపడ్డారు. అవసరమైన అనుమతులు పొందకుండా ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్న ప్రయత్నం కనిపిస్తోందన్నారు.

క్రెయిన్, ఇరాన్, రష్యా, చైనా, తైవాన్..తదితర దేశాల్లో స్టార్ లింక్ విషయంలో భద్రతాపరమైన ఆందోళనలు ఉన్నాయని మహాజన్ పేర్కొన్నారు. జాతీయ భద్రతా కారణాలు చూపుతూ స్టార్ లింక్కు అనుమతులు నిరాకరించడం వల్ల దేశీయంగా అభివృద్ధి చేసిన శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను మారుమూల గ్రామాలకూ అందించడడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.



పేపర్ లీకేజీలను అరికట్టొచ్చు

(మొదటి పేజీ తరువాయి)

ఎందుకు తలెత్తుతోందో దాని మూల కారణాలను గుర్తించి, ఒక క్రమబద్ధమైన విధానంతో పరిష్కరించవచ్చు. దీని కోసం సాంకేతికత వినియోగం అవసరం. మా కమిటీ ఇలాంటి వ్యవస్థాపరమైన సమస్యలన్నింటినీ పరిష్కరిస్తుంది. అదేవిధంగా అన్ని పరీక్షలను కంప్యూటర్ ఆధారిత పరీక్షలకు మార్చే అంశాన్ని కూడా పరిశీలిస్తోంది. మా సూచనలను అమలు చేయడానికి ప్రధాని ఎంతో ఆసక్తిగా ఉన్నారని భావిస్తున్నాను'' అని నీలేకని తెలిపారు. సాంకేతికతను పెద్దఎత్తున అమలు చేస్తున్నప్పుడు.. అది ప్రజలందరికీ ఎలా ప్రయోజనకరంగా ఉంటుందనే దానిపై తాను ఎల్లప్పుడూ దృష్టి పెడతానని అన్నారు.

హజ్–2027 ఏర్పాట్లపై చైర్మన్ హసన్ భాష కీలక సమావేశం

ముంబై/అమరావతి,అక్టోబర్ 13,(మనం న్యూస్): ముంబైలోని హజ్ కమిటీ ఆఫ్ ఇండియా కార్యాలయంలో, హజ్ కమిటీ ఆఫ్ ఇండియా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఈఓ) షానవాస్ సి. (ఐఏయస్) ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హాజీ షేక్ హసన్ బాషా మర్యాదపూర్వకంగా కలిసి, హజ్-2027కు సంబంధించిన వివిధ అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సమావేశంలో హజ్ యాత్రికులకు అవసరమైన సౌకర్యాల కల్పన, యాత్ర నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు, సేవల మెరుగుదల, యాత్రికులకు మరింత మెరుగైన సహకారం అందించడం వంటి ముఖ్యమైన అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు.హజ్ యాత్రికుల ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తూ, హజ్-2027 యాత్రను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అంశాలపై సమన్వయంతో ముందుకు సాగడమే ఈ సమావేశం ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. హజ్ యాత్రికుల అన్ని వేళల కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మైనార్టీ శాఖ మంత్రి ఫరూక్ ఆదేశాల మేరకు ఎల్లప్పుడూ హజ్ యాత్రికుల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు.

శ్రీశైలం ప్రాజెక్టుకు వరల్డ్ బుక్ఆఫ్ రికార్డుల్లో చోటు

(మొదటి పేజీ తరువాయి)

సేవలకు అంతర్జాతీయ గుర్తింపు లభించడం ఆనందంగా ఉందని మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. శ్రీశైలం జలాశయం దశాబ్దాలుగా భారీ వరదలను తట్టుకుంటూ ప్రజలకు సేవలందిస్తోందని మంత్రి తెలిపారు. ఇది కేవలం విద్యుత్ ఉత్పత్తి కేంద్రం మాత్రమే కాదని, లక్షలాది మంది తాగునీటి అవసరాలతో పాటు లక్షల ఎకరాల సాగునీటి అవసరాలను తీరుస్తున్న బహుళార్థ సాధక ప్రాజెక్టు అని వివరించారు. కృష్ణా జలాల వినియోగంలో కీలక పాత్ర పోషిస్తున్న శ్రీశైలం ప్రాజెక్టు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో విశేషమైన ప్రాధాన్యం కలిగి ఉందన్నారు.

పట్టిసీమతో రాయలసీమకు ప్రయోజనం

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టితో పట్టిసీమ ప్రాజెక్టును అందుబాటులోకి తీసుకురావడం వల్ల శ్రీశైలం జలాలను రాయలసీమ అవసరాలకు మరింత సమర్థంగా వినియోగించుకునే అవకాశం ఏర్పడిందని గొట్టిపాటి పేర్కొన్నారు. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు ఇప్పటివరకు సుమారు 500 టీఎంసీల నీటిని అందించడం వల్ల శ్రీశైలం జలాలను రాయలసీమ సాగు, తాగునీటి అవసరాలకు వినియోగించుకునేందుకు వెసులుబాటు కలిగిందన్నారు.

కృష్ణా డెల్టా రైతులకు అవసరమైన నీటిని అందిస్తూనే రాయలసీమ ప్రాంత అవసరాలకూ శ్రీశైలం జలాశయం అండగా నిలుస్తోందని తెలిపారు. అందుబాటులో ఉన్న జలవనరులను సమర్థంగా వినియోగించడం, ప్రాంతాల అవసరాలకు అనుగుణంగా నీటిని సద్వినియోగం చేయడంలో ముఖ్యమంత్రి ముందుచూపు స్పష్టంగా కనిపిస్తోందని మంత్రి పేర్కొన్నారు.

స్థానిక సమరంపై జగన్ సుదీర్ఘ కసరత్తు

తాడేపల్లి,అక్టోబర్,13,(మనం ప్రతినిధి): స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్.జగన్మోహన్రెడ్డి మరోమారు పార్టీ సీనియర్ నేతలతో సుదీర్ఘంగా చర్చలు జరిపారు. ఉదయం 11 గంటల నుంచి రాత్రి 7:30 గంటల వరకు ఆయన పార్టీ నాయకులతో మాట్లాడారు. అభ్యర్థుల ఎంపిక, సమర్థవంతంగా ఎన్నికలను ఎదుర్కోవడంపై పార్టీకి చెందిన రీజినల్ కో-ఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు, పార్లమెంటరీ పార్టీ అబ్జర్వర్లతో చర్చించారు. జిల్లాల వారీగా ఈ సమావేశాలు జరిగాయి. సంబంధిత రీజినల్ కో-ఆర్డినేటర్, జిల్లా అధ్యక్షుడు, పార్లమెంట్ అబ్జర్వర్లతో వైఎస్ జగన్ ముఖాముఖి చర్చలు జరిపారు. అభ్యర్థుల ఎంపిక, ఎన్నికలను ఎదుర్కోవడంపై ఆయన వారికి పలు సూచనలు చేశారు. రాష్ట్రంలో వివిధ కార్పొరేషన్లకు, మున్సిపాల్టీలకు రిజర్వేషన్లు ఖరారైన నేపథ్యంలో వీటిపై ప్రధానంగా చర్చ జరిగింది. రాష్ట్రంలో రెడ్బుక్ పాలన, అరాచకాలు కొనసాగుతున్న నేపథ్యంలో.. ఇంకా రెండున్నరేళ్లగా రాష్ట్రంలో సాగుతున్న దుర్మార్గపాలన, వాటి పరిస్థితులను పరిగణలోకి తీసుకుని బలమైన అభ్యర్థులను ఎంపిక చేయాలని, ఈ విషయంలో జాగ్రత్త తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే ప్రతిపాదిత అభ్యర్థులకు కుల ధ్రువీకరణ, నోడ్యూ సర్టిఫికెట్ విషయంలో అధికారులతో అక్రమాలు చేయిస్తున్నారన్నారు. విశాఖపట్నంలో శశికళ అనే తాజా మాజీ కార్పొరేటర్ ఎస్సీ కులస్తురాలు అయితే, ఆమెకు ఓసీ కాపుగా సర్టిఫికెట్ ఇవ్వడం దీనికి నిదర్శనమన్నారు. దీనిపై పోరాడి పరిష్కారం దక్కించుకునేలోగా ఎన్నికల సమయం ముగుస్తుందని, చంద్రబాబు ఇలాంటి తప్పుడు విధానాలను అనుసరిస్తున్నాడని మండిపడ్డారు. ఏజెన్సీ ప్రాంతాల్లో కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. అన్ని అంశాలపై రీజినల్ కో-ఆర్డినేటర్లు ఎప్పటికప్పుడు స్పందించాలని కోరారు. అసెంబ్లీ అబ్జర్వర్లు, పార్లమెంటు అబ్జర్వర్లు స్థానికంగా అందుబాటులో ఉండాలని నిర్దేశించారు.

అధికారాన్ని అడ్డుపెట్టుకుని చంద్రబాబు చేస్తున్న అక్రమాలు, అరాచకాలను ఎప్పటికప్పుడు నిలదీస్తూ ఉండాలని, వాటన్నింటినీ ప్రజల దృష్టికి తీసుకురావాలని, లీగల్ టీంను అప్రమత్తం చేసి కోర్టుల ద్వారా వెంటనే న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. ఎక్కడ ఏ ఇబ్బంది వచ్చినా విషయాన్ని వెంటనే ఎన్నికల కమిషన్తో పాటు, సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, ఈ ప్రక్రియను మొత్తం రికార్డు చేయాలని నిర్దేశించారు. వైయస్సార్సీపీ నాయకులను, కార్యకర్తలను బైండోవర్లు పేరిట పోలీసులు వేధింపులకు దిగుతున్న ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నాయని, వీటిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు. నిబంధనలకు విరుద్ధంగా, చట్టాన్ని ధిక్కరిస్తూ వ్యవహరించే వారిపై న్యాయపోరాటం తప్పదనే సందేశం ఇవ్వాలన్నారు. పార్టీ పట్ల అత్యంత విశ్వసనీయత, విధేయత ఉన్న వారికి అభ్యర్థుల ఎంపికలో ప్రాధాన్యత ఇవ్వాలని వైఎస్ జగన్ నిర్దేశించారు.

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రూబీ జూబ్లీ వేడుకలకు ఉపరాష్ట్రపతి సీపీ రాధా కృష్ణన్ హాజరు

(మొదటి పేజీ తరువాయి)

భారత ఉపరాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్ అక్టోబర్ 26 న హాజరవుతున్నారని విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డా. పి. చంద్రశేఖర్ మంగళవారం వెల్లడించారు. ఈ వేడుకలకు ఆయనను సాదరంగా ఆహ్వానించినట్లు తెలిపారు.

విశ్వవిద్యాలయం 40 సంవత్సరాల ప్ర స్థానాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న రూబీ జూబ్లీ వేడుకలకు ఉపరాష్ట్రపతి హాజరుకానుండటం విశ్వ విద్యాలయానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఈ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టనున్నట్లు తెలిపారు. వైద్య విద్య, ఆరోగ్య రంగాల్లో విశ్వవిద్యాలయం అందించిన సేవలను స్మరించుకుంటూ, భవిష్యత్తులో మరింత నాణ్యమైన వైద్య విద్యను అందించే దిశగా ఈ వేడుకలు స్ఫూర్తినిస్తాయని వీసీ చంద్రశేఖర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

కొత్త కోడలికి 25 రకాల బతుకమ్మల వాయినం

జగిత్యాల, అక్టోబర్ 13: బతుకమ్మ పండుగ సందర్భంగా జగిత్యాల జిల్లా మెట్ పల్లిలో 25 రకాల బతుకమ్మలను కొత్త కోడలికి వాయినం ఇచ్చారు. పల్లవి-అరవింద్లకు 5 నెల్ల క్రితం వివాహం జరిగింది. పెళ్లయ్యాక వచ్చిన తొలి బతుకమ్మ కావడంతో అత్తింటివారు.. పూలు, బత్తాయి, కాగితం, వెండి, నాణేలు, చాక్లెట్లు, బిస్కెట్లు, గాజులు, మెహందీ, ముత్యాలు, పసుపుకుంకుమ ఇలా పలు రకాల వస్తువులతో 25 రకాల బతుకమ్మలను తయారు చేశారు. నూతన దంపతులకు కొత్త బట్టలు పెట్టి బతుకమ్మ వాయినం ఇచ్చారు.

50 సార్లు ఫేలయ్యిండు.. ఆఖరికి సాధించిండు

హైదరాబాద్, అక్టోబర్ 13: లక్ష్యమేదైనా దాన్ని సాధించే వరకు పట్టు వదలకూడదు అనడానికి నిలువెత్తు నిదర్శనం నల్గొండ జిల్లా రామన్న పేటకు చెందిన సాయిచరణ్. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా 50 సార్లు పరీక్ష రాశారు. లక్ష్య సాధనలో వైఫల్యాలు ఎదురైనా కుంగిపోకుండా పట్టుదలతో ఏకంగా 12 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. ప్రస్తుతం తెలంగాణ పోలీస్ అకాడమీలో 46 వారాల శిక్షణను పూర్తి చేసుకుని డీఎస్పీగా విధుల్లో చేరబోతున్నారు.

అమ్మవారి అనుగ్రహంతోనే అంతరంగ పరివర్తన

భక్తులకు పరిపూర్ణానంద స్వామి పిలుపు

మూడో రోజు ఘనంగా మహాశక్తి యాగం

కాకినాడ రూరల్, అక్టోబర్ 13: మనిషి శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ప్రశాం తతను, ఆధ్యాత్మిక ఉన్నతిని సాధించాలంటే తన జీవితాన్ని తాను పరిశీలించుకోవాలని, అనవసరమైన ఆలోచనలు, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ అమ్మవారిపై భక్తి, విశ్వాసాలతో ముందుకు సాగాలని పరిపూర్ణానంద స్వామి పిలుపునిచ్చారు. కాకినాడ శ్రీ పీఠంలో జరుగుతున్న 'మహాశక్తి యాగం' కార్యక్రమం మంగళవారం కూడా ఎంతో ఘనంగా జరిగాయి. శ్రీపీఠంలో వేంచేసియున్న ఐశ్వర్యంబికా అమ్మవారు శ్రీ గాయత్రి దేవిగా దర్శనం ఇచ్చారు. మూడో రోజు కూడా భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పరిపూర్ణానంద స్వామి మాట్లాడుతూ మనిషి జీవితంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించేందుకు అంతరంగ పరివర్తన ఎంతో అవసరమని, అమ్మవారి అనుగ్రహంతో మనసును అర్థం చేసుకునే ప్రయత్నం చేసినప్పుడే నిజమైన మార్పు ప్రారంభమవుతుందని వివరించారు. మహాశక్తి యాగంలో భాగంగా నిర్వహించిన ఆధ్యాత్మిక ప్రవచనంలో ఆయన లలితా సహస్రనామ విశిష్టత, మానవ జీవితం విలువ, శరీర ఆరోగ్యం, కుటుంబ బాధ్యతలు, శరణాగతి తదితర అంశాలను విపులంగా వివరించారు.

ఏడు ప్రధాన అవయవాలు.. ఆరోగ్యానికి ఆధారం

మానవ శరీరంలో శిరస్సు, వెన్నెముక, ఊపిరితిత్తులు, గుండె, కాలేయం, జీర్ణాశయం, మూత్రపిండాలు కీలకమైనవని స్వామి పేర్కొన్నారు. ఈ ఏడు అవయవాలను సప్తఋషులతో పోలుస్తూ, అవి ఆరోగ్యంగా ఉన్నప్పుడే మనిషి జీవనం సక్రమంగా సాగుతుందని వివరించారు. మనిషి తన శరీరాన్ని నిర్లక్ష్యం చేస్తూ ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో చేసే చిన్నచిన్న తప్పిదాలతో ఆరోగ్యాన్ని దెబ్బతీసుకుంటున్నాడని అన్నారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేసినా ప్రకృతి ప్రసాదించిన మానవ శరీరంలోని ప్రతి అవయవాన్ని యథాతథంగా సృష్టించడం మానవ సమాజానికి సాధ్యం కాలేదని పేర్కొన్నారు. కృత్రిమ అవయవాల విషయంలో వైద్యరంగం పురోగతి సాధించినప్పటికీ, శరీరంలోని అన్ని వ్యవస్థలను పూర్తిస్థాయిలో భర్తీ చేయడం సాధ్యం కాదనే విషయాన్ని గుర్తించాలని సూచించారు. అందువల్ల శరీరాన్ని జాగ్రత్తగా కాపాడుకోవడం, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వివరించారు.

అష్టమి నాడు సహస్ర కుండాత్మక నవశక్తి హోమం

ప్రపంచవ్యాప్తంగా, సమాజంలో, కుటుంబాల్లో అనేక రకాల సమస్యలు పెరుగుతున్నాయని, ప్రజలు మానసిక ఒత్తిళ్లు, ఆందోళనలతో సతమతమవుతున్నారని పరిపూర్ణానంద స్వామి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో లోకకల్యాణాన్ని ఆకాంక్షిస్తూ అష్టమి తిథి నాడు సహస్ర కుండాత్మక నవశక్తి హోమాన్ని నిర్వహించాలని సంకల్పించినట్లు తెలిపారు. ఆదివారం అష్టమి సందర్భంగా ఉదయం 9 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని, భక్తులు ఉదయం 8.30 నుంచి 8.45 గంటలలోపు కార్యక్రమ ప్రాంగణానికి చేరుకుని కూర్చోవాలని సూచించారు. ఆ రోజు ఐశ్వర్య దీప ప్రత్యేక పూజ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఐశ్వర్య దీప పూజలో సుమారు రెండు గంటలపాటు అర్చన, లలితా సహస్రనామ పారాయణం, ఖడ్గమాల పఠనం ఉంటాయని వివరించారు. సుమారు 10 వేల మంది భక్తులు పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నవశక్తి హోమంలో పాల్గొనదలచిన భక్తులు, ఐశ్వర్య దీప పూజలో మాత్రమే పాల్గొనాలనుకునే వారు ముందుగానే కార్యాలయాన్ని సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. రెండు కార్యక్రమాల్లో పాల్గొనేవారికి అవసరమైన ఏర్పాట్లు కల్పిస్తామని తెలిపారు.

ప్రతిరోజూ విశేష హోమాలు, అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు

మహాశక్తి యాగ ప్రాంగణంలో ప్రతిరోజూ సాయంత్రం 6.30 గంటల నుంచి విశేష హోమాలు నిర్వహిస్తున్నట్లు స్వామి తెలిపారు. గాయత్రీ హోమం, ప్రత్యంగిరా హోమం, వారాహి హోమం, బగళాముఖి హోమాలతోపాటు ఆయా రోజుల్లో అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, అర్చనలు, ఆరాధనలు, జపం, తర్పణం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమాలను భక్తులు ప్రత్యక్షంగా వీక్షిస్తూ ఆధ్యాత్మిక సాధనలో పాల్గొనేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. దూర ప్రాంతాల్లో ఉన్న భక్తులు కూడా ప్రత్యక్ష ప్రసారం ద్వారా కార్యక్రమాల్లో భాగస్వాములు కావచ్చని, ఐశ్వర్య దీప పూజకు సంబంధించిన వివరాలను నిర్వాహకుల కార్యాలయంలో తెలుసుకోవాలని సూచించారు. పూజలు, పారాయణాలు, హోమాల్లో పాల్గొనడం ద్వారా పొందే ఆధ్యాత్మిక అనుభూతి రోజువారీ జీవితంలోనూ ప్రతిఫలించాలని పరిపూర్ణానంద స్వామి ఆకాంక్షించారు. పూజ చేసిన తర్వాత తిరిగి పాత అలవాట్లకే పరిమితం కాకుండా, ఆలోచనల్లో, ప్రవర్తనలో, కుటుంబ సంబంధాల్లో సానుకూల మార్పును తీసుకురావాలని సూచించారు. అమ్మవారిపై విశ్వాసాన్ని పెంపొందించుకుంటూ, శరీర ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, కాలాన్ని సద్వినియోగం చేసుకుంటూ, కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఉర్సు ఉత్సవాలకు వైయస్ జగన్ను ఆహ్వానించిన కడప అమీన్ పీర్ దర్గా ప్రతినిధులు

తాడేపల్లి, అక్టోబర్, 13,(మనం ప్రతినిధి): వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ ను కడప అమీన్ పీర్ దర్గా పీఠాధిపతి, సభ్యులు కలిసి ఉర్సు ఉత్సవాలకు ఆహ్వానించారు.

ఈ నెల 24 నుంచి 30 వరకు కడప అమీన్ పీర్ దర్గాలో ఉర్సు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు వారు వైయస్ జగన్కు వివరించారు. ఉర్సు ఉత్సవాలను ఘనంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని దర్గా ప్రతినిధులకు వైయస్ జగన్ సూచించారు. ఈ సందర్భంగా అమీన్ పీర్ దర్గా ఉర్సు ఉత్సవాల ప్రాముఖ్యత, ప్రత్యేకతపై పీఠాధిపతి, సభ్యులతో వైయస్ జగన్ చర్చించారు. కడప అమీన్ పీర్ దర్గా ఆధ్యాత్మిక విశిష్టతతో పాటు మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే పవిత్ర స్థలం అని ఆయన పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు భక్తిశ్రద్ధలతో దర్గాను దర్

ప్రపంచ స్థాయి పరిశోధన విద్యను అందించడంలో భాగంగా భాగస్వామ్యాన్ని విస్తరించిన మెల్‌బోర్న్ యూనివర్సిటీ

తిరుపతి, అక్టోబర్ 13: ప్రతిభావంతులైన విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో అనుసంధానమైన, పరిశోధనకు ప్రాధాన్యతనిచ్చే విజ్ఞాన శాస్త్ర విద్యను అందించేందుకు మెల్బోర్న్ విశ్వవిద్యాలయం, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఈఆర్) తిరుపతి తమ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకున్నాయి. ఇందులో భాగంగా కొత్త ద్వంద్వ డిగ్రీ (డ్యూయల్ డిగ్రీ) కార్యక్రమాన్ని ప్రారంభించాయి. ఢిల్లీలోని మెల్బోర్న్ గ్లోబల్ సెంటర్లో ప్రకటించిన ఈ కొత్త బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ ఇంటిగ్రేటెడ్ (ఆనర్స్) 2+2 ద్వంద్వ డిగ్రీ కార్యక్రమం, పరిశోధనకు ప్రాధాన్యతనిచ్చే ఈ రెండు సంస్థల ప్రత్యేక నైపుణ్యాలను సమన్వయం చేస్తుంది. సమాజ పురోగతికి, ఆర్థిక అభివృద్ధికి విజ్ఞాన శాస్త్రమే కీలక చోదక శక్తి అనే ఉమ్మడి దార్శనికతకు ఈ భాగస్వామ్యం నిదర్శనం.

ప్రొఫెసర్ మిస్టర్ ఫ్రాంక్ వెటెరే, ప్రో వైస్-ఛాన్సలర్ (గ్లోబల్), మెల్బోర్న్ యూనివర్సిటీ మాట్లాడుతూ, ఈ కొత్త కార్యక్రమం, వర్ధమాన శాస్త్రవేత్తలు అంతర్జాతీయ అనుభవాన్ని పొందడంతో పాటు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంక్లిష్ట సవాళ్లను పరిష్కరించేందుకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అరుదైన అవకాశాన్ని వారికి అందిస్తుంది, అని అన్నారు.

మెల్బోర్న్ విశ్వవిద్యాలయం, ఐఐఎస్ఈఆర్ తిరుపతి కలిసి అంతర్జాతీయ సవాళ్లకు పరిష్కారాలను కనుగొనగల సామర్థ్యం ఉన్న, ప్రపంచంతో అనుసంధానమైన కొత్త తరం శాస్త్రవేత్తలను తీర్చిదిద్దుతున్నాయి. భారతదేశంలో చైతన్యవంతమైన, వేగంగా అభివృద్ధి చెందుతున్న సైంటిఫిక్ కమ్యూనిటీ ఉంది, అని ప్రొఫెసర్ వెటెరే అన్నారు. ఇలాంటి భాగస్వామ్యాలు రెండు సంస్థలు పరస్పరం నేర్చుకోవడానికి, తమ నైపుణ్యాలను పంచుకోవడానికి, ఇరు దేశాల మధ్య పరిశోధన, విద్యా సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడానికి విలువైన అవకాశాలను అందిస్తాయి.

ఈ కొత్త కార్యక్రమంలో భాగంగా, భారతీయ విద్యార్థులు తమ మొదటి రెండేళ్ల చదువును ఐఐఎస్ఈఆర్ తిరుపతిలో, తదుపరి రెండేళ్ల చదువును ఆస్ట్రేలియాలోని మెల్బోర్న్ విశ్వవిద్యాలయంలో కొనసాగిస్తారు. ఈ నాలుగేళ్ల కార్యక్రమాన్ని పూర్తి చేసిన విద్యార్థులు, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఈ రెండు సంస్థల నుంచి రెండు బ్యాచిలర్ ఆనర్స్ డిగ్రీలను పొందుతారు.

విద్యార్థులు బయోటెక్నాలజీ, కెమిస్ట్రీ, ఎకోసిస్టమ్ సైన్స్, పర్యావరణ శాస్త్రం, ఫుడ్ సైన్స్, జనెటిక్స్, ఫిజిక్స్, ప్లాంట్ సైన్స్ వంటి విభిన్న అధ్యయన రంగాల్లో తమకు నచ్చిన మేజర్ను ఎంచుకోవచ్చు.

ఈ కార్యక్రమం పూర్తి చేసిన విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు కూడా మంచి అవకాశాలను పొందుతారు. వారు మాస్టర్స్ డిగ్రీలో చేరడంతో పాటు, అడ్వాన్స్డ్ స్టాండింగ్ సదుపాయం ద్వారా తక్కువ సమయంలోనే తమ తదుపరి డిగ్రీని పూర్తి చేసుకునే అవకాశం కూడా ఉంటుంది.

ఈ డిగ్రీ కార్యక్రమంలో చేరిన విద్యార్థులు స్వయంచాలకంగా సైన్స్ గ్లోబల్ స్కాలర్స్ ప్రోగ్రామ్లో భాగమవుతారు. పరిశోధనలో పరస్పర సహకారాన్ని పెంపొందించడం, ప్రతిభావంతుల మార్పిడికి తోడ్పడడం, ఆవిష్కరణలు, శాస్త్రీయ విజ్ఞాన మార్పిడికి కొత్త అవకాశాలను కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యం.

ఈ కార్యక్రమం సైన్స్ ఎడ్యుకేషన్ భవిష్యత్తులో ఒక ముఖ్యమైన పెట్టుబడిగా నిలుస్తుందని, ఆస్ట్రేలియా-భారత్ సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని ప్రొఫెసర్ మోయిరా ఓ'బ్రియన్, సైన్స్ డీన్, మెల్బోర్న్ యూనివర్సిటీ అన్నారు.

ప్రపంచ స్థాయి పరిశోధనా సామర్థ్యాన్ని, విద్య పట్ల మరియు ప్రజల భాగస్వామ్యం పట్ల నిబద్ధతను సమన్వయం చేయడం ద్వారా, శాస్త్రీయ విజ్ఞాన మార్పిడికి ఒక వేదికను సృష్టిస్తున్నాము. అదే సమయంలో, భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను పరిష్కరించగల తదుపరి తరం శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలను తీర్చిదిద్దుతున్నాము, అని ప్రొఫెసర్ ఓ'బ్రియన్ అన్నారు.

'అకడమిక్ నైపుణ్యం, పరిశోధన ఆధారిత అభ్యాసంపై ఆధారపడిన అంతర్జాతీయ విద్య యొక్క ప్రయోజనాలను విద్యార్థులు పొందుతారు.'

అంతర్జాతీయ స్థాయిలో జ్ఞానం, విలువలు, ఆవిష్కరణల పరస్పర మార్పిడిని ప్రోత్సహించాలనే భారతదేశ లక్ష్యాన్ని ఈ చొరవ మరింత ముందుకు తీసుకెళ్తుందని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఈఆర్) తిరుపతి డైరెక్టర్ ప్రొఫెసర్ శాంతను భట్టాచార్య అన్నారు. రెండు విభిన్న విద్యా వాతావరణాల్లో పరిశోధన ఆధారిత అభ్యాసంలో పాల్గొనే అద్భుతమైన అవకాశాన్ని ఈ కార్యక్రమం విద్యార్థులకు అందిస్తుంది. అంతేకాకుండా, వారి భవిష్యత్ శాస్త్రీయ పరిశోధనలు, కార్యకలాపాలకు దిశానిర్దేశం చేసే అంతర్జాతీయ నెట్వర్క్ను ఏర్పరచుకోవడానికి దోహదపడుతుంది, అని ప్రొఫెసర్ భట్టాచార్య అన్నారు.

సమాచారాన్ని నిర్ణీత గడువులోగా అర్జీదారులకు అందించాలి

- జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. సాలు రెడ్డి

అనంతపురం, కలెక్టరేట్ అక్టోబర్ 13: మనం న్యూస్: సమాచార హక్కు చట్టం-2005 కింద దరఖాస్తుదారులు కోరిన సమాచారాన్ని నిర్ణీత గడువులోగా అందించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. సాలు రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.

మంగళవారం అనంతపురంలోని జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో సమాచార హక్కు చట్టం (ఆర్.టి.ఐ) వారోత్సవాల్లో భాగంగా జిల్లాలోని డీడీఓలకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం అమలుపై అధికారులు, సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతి కార్యాలయంలో ప్రజా సమాచార అధికారులు (పి ఐ ఓ లు), సహాయ ప్రజా సమాచార అధికారులు (ఏపీఐఓ లు) వివరాలను తెలిపే నోటీసు బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

అదేవిధంగా, సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 4(1)(బి) ప్రకారం వెల్లడించాల్సిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు నవీకరించి, ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. చట్ట నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ, పారదర్శకమైన పరిపాలనకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు బి. లాల్యా నాయక్, సమాచార హక్కు పరిరక్షణ సంఘం అనంతపురం అధ్యక్షులు హొన్నూరప్ప, ఆర్.టి.ఐ యాక్ట్ ఫైట్ ఫర్ రైట్ వ్యవస్థాపకులు కె.పి. రాజు, సమాచార హక్కు చట్టం పరిరక్షణ సంఘం జనరల్ సెక్రటరీ మీనా బాల, సమాచార హక్కు చైతన్య వేదిక అనంతపురం అధ్యక్షులు రాయల కొండయ్య పాల్గొన్నారు.

అలాగే, రోజా పుష్పలత, సహాయ వ్యవసాయ సంచాలకులు (ఎస్ టి ఎల్), హేమావతి, సహాయ వ్యవసాయ సంచాలకులు (ఎఫ్ సి ఓ ల్యాబ్), అర్చన, సహాయ వ్యవసాయ సంచాలకులు(భూ సంరక్ష ఆర్.రాకేష్ నాయక్, వ్యవసాయ అధికారి, సునీత, వ్యవసాయ అధికారి, అర్చన, భూసంరక్షణ విభాగం సహాయ వ్యవసాయ సంచాలకులు, జిల్లా వ్యవసాయ కార్యాలయ పరిపాలన అధికారి ఎస్. బాలాజీ నాయక్, పర్యవేక్షకులు రాజ్యలక్ష్మి, జిల్లా అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

60మంది ఎస్సీ ఎస్టీ రైతులకు ట్రాన్స్‌ఫార్మర్ల పంపిణీ

- ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిలు

మడకశిర, అక్టోబర్ 13,మనంన్యూస్: మడకశిర నియోజకవర్గం లోని 60 మంది ఎస్సీ,ఎస్టీ రైతులకు విద్యుత్ ట్రాన్ ఫార్మర్లను మంగళ వారం పంపిణీ చేసినట్లునట్లు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిలు తెలిపారు. మడకశిర పట్టణంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణంలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు డాక్టర్ డి. శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ ఎన్. లక్ష్మీనారాయణ తదితరులు కలసి ఎస్సీ, ఎస్టీ రైతులకు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు మేలు చేకూర్చేలా ప్రభుత్వం కొత్తగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. కావున ఎస్సీ, ఎస్టీ రైతులు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాల్సిందిగా అయన కోరారు.రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. వ్యవసాయ రంగానికి నిరంతరం విద్యుత్ అందించడమే లక్ష్యంగా రైతులకు ట్రాన్స్ ఫార్మర్లను పంపిణీ చేసినట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బిఎస్ గురుమూర్తి, డైరెక్టర్ రామకృష్ణ, మాజీ జెడ్పీటీసీ ఉమేష్, అన్ని మండలాల టిడిపి కన్వీనర్లు, సింగిల్ విండో అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కూటమి కుటుంబ సభ్యులు,లబ్ధిదారులైన ఎస్సీ, ఎస్టీ రైతులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే

ఆ కుంబానికి అండగా వుంటామని హామీ

కుందుర్పి, అక్టోబర్ 12 మనంన్యూస్: కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధిలోని కుందుర్పి మండలం తెనగల్లు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త సల్మాన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే.అయితే ఈ విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే, అమిలినేని, సురేంద్రబాబు వారు మానవతా హృదయాన్ని ఉదరతను మరోసారి చాటుకున్నారు. నేడు సోమవారం కళ్యాణదుర్గంలోని ప్రజా వేదిక కార్యక్రమంలో మృతుని భార్య షమీమ్ కు రూ. 25,000 ఆర్థిక సాయాన్ని స్వయంగా ఆయన చేతులు మిదుగా అందజేశారు . ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని ఓదార్చి, ఆయన అన్ని విధాలా మికుటుంబంకు అండగా ఉంటానని ఎమ్మెల్యే ఈసందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థిక సాయం, నిత్యావసర సరుకుల పంపిణీ

శంఖవరం అక్టోబరు 13 మనం ప్రతినిధి: కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడి గ్రామంలోని కొండవారిపేటలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయి నిరాశ్రయులైన

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా అండగా నిలిచారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధమై నిత్యావసర వస్తువులు కోల్పోయిన బాధిత కుటుంబానికి బియ్యం, దుప్పట్లు, ఇతర నిత్యావసర సరుకులను అందించారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ సహాయ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రమాదంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి అవసరమైన సహకారం అందించడం ద్వారా వారికి కొంత ఊరట కల్పించే ప్రయత్నం చేశారు. అగ్ని ప్రమాదంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు సహాయం అందించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కత్తిపూడి సొసైటీ బ్యాంకు చైర్మన్ గాబు కృష్ణమూర్తి, కత్తిపూడి గ్రామ అధ్యక్షుడు కేలంగి జన, మాజీ ఎంపీటీసీ కంచిబోయిన శ్రీను, నీటి సంఘం అధ్యక్షుడు దేశీలంక వెంకటరమణ, హైస్కూల్ చైర్మన్ వైభోయిన నాని, నక్క శ్రీను, చోడపునీది బాబ్జి, గ్రామ రెవెన్యూ అధికారి పాండవులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ శాఖలతో సమన్వయం, డిజిటల్ గవర్నెన్స్

ఆంధ్రప్రదేశ్ ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఏఅండ్ఈ) ఎస్.శాంతిప్రియ

అనంతపురం, కలెక్టరేట్ అక్టోబర్ 13 మనం న్యూస్ : ఆంధ్రప్రదేశ్, ప్రధాన అకౌంటెంట్ జనరల్ (అకౌంట్స్ అండ్ ఎంటైటిల్మెంట్స్) కార్యాలయం వారు అక్టోబర్ 14, 15 తేదీలలో అనంతపురంలోని కలెక్టరేట్ కార్యాలయంలోని రెవెన్యూ భవన్లో పెన్షన్ జీపీఎఫ్ అదాలత్ను నిర్వహిస్తున్నారని, పెన్షన్ అండ్ జీపీఎఫ్ అదాలత్ను సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఏఅండ్ఈ) ఎస్.శాంతిప్రియ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 14న జి బి పి ఎస్ (రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రాసెసింగ్ సిస్టం) మరియు పెన్షన్ కేసులను జిపిఎఫ్ కేస్లలో ఆన్లైన్లో పెట్టడంపై డిడిఓ లందరికీ వర్క్షాప్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈనెల 15న పెన్షనర్లకు సంబంధించిన అంశాలపై సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పెన్షన్, జీపీఎఫ్, పదవీ విరమణ సేవలకు సంబంధించిన ఇతర అంశాలలో తక్షణ మార్గదర్శకత్వం, ఫిర్యాదుల పరిష్కారం, మద్దతును అందించడం ద్వారా పెన్షన్, జీపీఎఫ్ సేవల అందజేతను సరళతరం చేయడమే ఈ పౌర-కేంద్రీకృత కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని వివరించారు. ప్రభుత్వ శాఖలతో మెరుగైన సమన్వయం, డిజిటల్ గవర్నెన్స్ కార్యక్రమాల ద్వారా పదవీ విరమణ ప్రయోజనాలను సకాలంలో ప్రాసెసింగ్ ను కూడా ఈ అదాలత్ ప్రోత్సహిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ తో పాటు సీనియర్ అధికారులు పెన్షనర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ ఆఫీసర్లు (డీడీవోలు), పెన్షన్ శాంక్షనింగ్ అథారిటీలు (పీఎస్ఏలు) తో నేరుగా మాట్లాడి పెన్షన్, జీపీఎఫ్ కు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతపురం, శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లాలకు సంబంధించి ఈ అదాలత్ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత జిల్లాలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, డీడీవోలు, పీఎస్ఏలు ఈ కార్యక్రమంలో పాల్గొని వేగవంతమైన, పారదర్శకమైన, ఇబ్బందులు లేని పదవీ విరమణ సేవలను పొందాలని విజ్ఞప్తి చేశారు.

అన్నవరం కొండపై వసతి గృహాలు, వ్రత మండపాలపై ఈవో తనిఖీ

- భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం
- అధికారులకు పలు సూచనలు

అన్నవరం, అక్టోబర్ 13, మనం న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఈ క్రమంలో దేవస్థాన కార్యనిర్వహణ అధికారి (ఈవో) మంగళవారం నాడు దేవస్థాన పరిధిలోని వసతి గృహాలు, పరిసర ప్రాంతాలు, వ్రత మండపాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లో భక్తులకు అందుతున్న సదుపాయాలు, గదుల నిర్వహణ, పరిసర ప్రాంతాల పరిశుభ్రత, వ్రత మండపాల్లో భక్తుల సౌకర్యార్థం చేపట్టిన ఏర్పాట్లను

ఈవో పరిశీలించారు. స్వామివారి దర్శనానికి, సత్యనారాయణ స్వామివారి వ్రతాలు ఆచరించేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు.

అలాగే వసతి గృహాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, పరిసర ప్రాంతాలను నిరంతరం శుభ్రంగా ఉంచాలని, వ్రత మండపాల్లో అవసరమైన సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. భక్తుల అవసరాలను గుర్తించి, సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

భక్తుల సంతృప్తే ప్రాధాన్యం

అన్నవరం క్షేత్రానికి నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో వసతి, పరిశుభ్రత, వ్రతాల నిర్వహణకు సంబంధించిన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించడం ప్రాధాన్యత సంతరించుకుంది. భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతితో పాటు సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు దేవస్థాన యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఈవో సూచించారు.

భక్తులకు మెరుగైన సేవలు అందించడం, దేవస్థాన పరిధిలోని సౌకర్యాలను నిరంతరం పర్యవేక్షించడం లక్ష్యంగా ఈ తనిఖీ నిర్వహించినట్లు తెలుస్తోంది.

శంఖవరంలో రూ.2.10 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం!

శంఖవరం, అక్టోబరు 13: కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని శంఖవరం గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి మరో ముందడుగు పడింది.

జిల్లా మినరల్ ఫండ్ (డిఎంఎఫ్) నుంచి రూ.1.50 కోట్లు, మండల పరిషత్ మరియు గ్రామ పంచాయతీ నిధుల నుంచి రూ.60 లక్షలతో శంఖవరం గ్రామంలోని ఎంపీడీఓ కార్యాలయం నుంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మీదుగా ఊర మదుం వరకు పాడైపోయిన రహదారుల అభివృద్ధి పనులను మంగళవారం ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.

శంఖవరానికి చేరుకున్న ఎమ్మెల్యే వరుపుల

సత్యప్రభకు రాష్ట్ర టీడీపీ కార్యదర్శి, అన్నవరం దేవస్థానం పాలకమండలి సభ్యులు పర్వత సురేష్ ఆధ్వర్యంలో కూటమి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ఛిద్రమైన రోడ్లకు మరమ్మతులు, అభివృద్ధి పనులు చేపట్టడం ద్వారా ప్రజల రాకపోకలను సులభతరం చేయడంతో పాటు, ప్రమాదాల ముప్పును తగ్గించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కీర్తి వెంకట సుభాష్, మండల టీడీపీ అధ్యక్షుడు ఈగల దేవుళ్లు, నాయకులు బద్ది రామారావు, పోలం చిన్నా, గాబు కృష్ణమూర్తి, బొమ్మిడి సత్తిబాబు, బొర్రా వాసు, పాకల ప్రసాద్, సాధనాల లక్ష్మీ బాబు, కంచిబోయిన శ్రీను తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

అన్నవరం దేవస్థానంలో పలువురు రికార్డు అసిస్టెంట్లకు పదోన్నతులు

జూనియర్ అసిస్టెంట్లుగా బాధ్యతలు

వివిధ విభాగాల్లో సేవలందిస్తున్న ఉద్యోగులకు గుర్తింపు

అన్నవరం, అక్టోబర్ 13, మనం న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాకినాడ జిల్లా అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో పలువురు రికార్డు అసిస్టెంట్లకు జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు లభించాయి. దేవస్థానంలోని వివిధ విభాగాల్లో విధులు

నిర్వహిస్తూ సేవలందిస్తున్న ఉద్యోగులకు ఈ పదోన్నతులు కల్పించారు.

జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి పొందిన వారిలో అరవింద్ కుమార్, నాగమహేశ్వరరావు, బర్ల రాజేష్, శ్రీపాద సుబ్రహ్మణ్య శర్మ, సంతోష్, బాబురావు, పి.వి.ఎన్.డి. ప్రసాద్, అనిల్ కుమార్ ఉన్నారు. వీరంతా ప్రస్తుతం అన్నవరం దేవస్థానంలోనే వివిధ విభాగాల్లో విధులు నిర్వర్తిస్తున్నారు.

అదేవిధంగా మరో ఇద్దరు రికార్డు అసిస్టెంట్లకు ఇన్చార్జి జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించారు. ఈ జాబితాలో బాలు, రావి సురేష్ ఉన్నారు.

దేవస్థానంలో వివిధ బాధ్యతలు నిర్వహిస్తున్న ఉద్యోగులకు పదోన్నతులు లభించడంతో సంబంధిత ఉద్యోగుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఉద్యోగుల సేవలు, విధి నిర్వహణకు తగిన గుర్తింపు లభించిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ పదోన్నతులతో ఉద్యోగులు మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ దేవస్థాన పరిపాలనా వ్యవస్థను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తారని ఆశిస్తున్నారు.

కార్తీక మాస భక్తుల సౌకర్యాలపై సమన్వయ సమీక్ష

తెప్పోత్సవం, గిరిప్రదక్షిణకు పటిష్ట ఏర్పాట్లు

అన్నవరం, అక్టోబర్ 13, మనం న్యూస్ : రాబోయే పవిత్ర కార్తీక మాసంలో అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దర్శనానికి వచ్చే వేలాది మంది భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో మంగళవారం దేవస్థాన ప్రాంగణంలో సమన్వయ సమీక్ష సమావేశం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, ఈవో నల్లం సూర్య చక్రధర్ రావు, ధర్మకర్తల మండలి చైర్మన్ ఐ.వి. రోహిత్తో పాటు వివిధ శాఖల అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు. కార్తీక మాసంలో భక్తుల రద్దీకి అనుగుణంగా క్యూ లైన్లు, ఉచిత తాగునీరు, మజ్జిగ, అల్పాహార పంపిణీకి ముందస్తు ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. తెప్పోత్సవం సందర్భంగా పంపా నదిలో గజ ఈతగాళ్లు, బోట్లు సిద్ధంగా ఉంచడంతో పాటు గిరిప్రదక్షిణ మార్గంలో లైటింగ్, వైద్య శిబిరాలు, రహదారి మరమ్మతులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కొండపై వాహనాల రాకపోకల నియంత్రణకు ప్రత్యేక ట్రాఫిక్ ప్రణాళికతో పాటు 24 గంటల వైద్య సేవలు, అంబులెన్సులు, అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్తీక మాస ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కోరారు. భక్తుల సేవే ప్రధాన లక్ష్యంగా గిరిప్రదక్షిణ, తెప్పోత్సవం, స్వామివారి వ్రతాలకు వచ్చే భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఈవో నల్లం సూర్య చక్రధర్ రావు తెలిపారు.

కోట తెదేపా నాయకులు ఎమ్మెల్యే అమిలినేనికి సన్మానం

కళ్యాణదుర్గం అక్టోబర్ 13 మనం న్యూస్: 18 వ వార్డ్ ఇంచార్జ్ ఎస్ రామన్న ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని కోటవీధిలో గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నికైన కొడిగి రాము మరియు ఆదర్శ పాఠశాల ఏకగ్రీవంగా ఎన్నికైన ఎం తిమ్మరాజు మరియు 18 వార్డ్ టీడీపి నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజావేదికలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపి సీనియర్ నాయకులు ఆకుల రెహమాన్ ట్రాక్టర్ గోపాలప్ప స్టోర్ డీలర్ రామాంజనేయులు రమణ బోయ మారుతి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం

శంఖవరం, అక్టోబరు 13 మనం ప్రతినిధి: స్నేహానికి అర్థం చెప్పడంతో పాటు, విద్య ద్వారానే పేద విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించవచ్చనే మంచి సంకల్పంతో శంఖవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1989-90 బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థి గాది కొండబాబు తన సేవా స్ఫూర్తిని చాటుకున్నారు. తన కుమారుడు సాయి వెంకట శ్రీ అభినవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని, తన సహచర మిత్రుడు స్వర్గీయ మైనం రామకృష్ణ కుమార్తె చక్రదర్శినికి విద్యాభ్యాసం నిమిత్తం రూ.10,000 ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో కొండబాబు మిత్రులు దాసరి శ్రీనివాసరావు, కుసుమంచి లక్ష్మణరావు, బొండా జగదీష్, రేలంగి దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పోలీసుల పల్లె నిద్ర

అదే ఫ్రేమ్

ఎప్పుడూ నన్నే చూస్తూ
నాతో మాట్లాడుతూ ఉంటుంది
చెప్పాల్సిన మాటలు

రోజు కొన్ని చెబుతూ
చటుక్కున ఫ్రేమ్ లోకి
వెళ్లిపోతుంటారు

ఎందుకిలా అలసిపోరు
ఋతువులు చల్లిపోయే
రేణువులు ఏ దోసిలి నింపేనో

ఏమిటి ఈ కాసింత కాలానికే
ఇన్ని దాగుడు మూతలు
ఎన్ని పాటలు పాడిపోయారో

ఎన్ని పూలు జల్లిపోయారో
అలా మెల్లగా గోడపై నుంచి
చూస్తూ ఉంటారు

వారికి ఇక ఏమి కాదు
ఎండ తీవ్రత లేదు

చలికాటు తెలవదు
వాన పోరు లేదు

ఇల్లంతా తిరిగి
కాస్తా

అలజడి రేపి పోతారు
ఒక రోజు నేను మీలో కలుస్తా

- డా. సుంకర రమేశ్
9492180764

ఎడిట్ పేజీ కోసం మీ
సామాజిక విశ్లేషణలు,
సాహిత్య వ్యాసాలు
manamlekhalu@ gmail.com
మెయిల్ అడ్రస్‌కు పంపగలరు

ఈ పేపర్ కోసం
https://www.manamepaper.com/
వెబ్‌సైట్‌లో చూడండి– ఎడిటర్

మూఢ నమ్మకం కూడా అనారోగ్యమే!

దేశ జనాభాలోని ఎక్కువ శాతం మంది ఏదో ఒక జబ్బుతో బాధపడుతూ ఉండడంతో భారత ఆరోగ్య ముఖ చిత్రం ఏ మాత్రం ఆశాజనకంగా లేదు. అనారోగ్యంతో కునారిల్లుతున్న మానసిక దుర్బలులు ఈ దేశాన్ని పరిపాలిస్తుంటే, బలమైన ఆర్థిక వ్యవస్థ నిర్మించబడుతుందా? అభివృద్ధి లక్ష్యాల్ని అందుకో గలమా? ప్రత్యేకించి గ్రామీణ, పట్టణ పేదల స్థితి ఆందోళన కరంగా ఉందన్నది పాలకులు గ్రహిస్తారా? ఇతర ఎన్నెన్నో కారణాలతో పాటు ఆకలి, పోషకాహార లోపం దేశ ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తూ ఉందన్న విషయంపై దృష్టి సారిస్తారా? వ్యవసాయం పై దృష్టి పెట్టకుండా పేదరికాన్ని, ఆకలిని, పోషకాహార లోపాన్ని తొలగించడం సాధ్యం కాదు. ఒక అమెరికన్ అధ్యయన సంస్థ నిర్వహించిన సర్వే ప్రకారం పట్టణాల మౌలిక సదుపాయాలకు పెట్టే ఖర్చు కంటే వ్యవసాయ రంగానికి పెట్టే పెట్టుబడులు ఏదురెట్లు తక్కువ. అలాంటప్పుడు పేదరికం ఎలా నిర్మూలించబడు తుంది? కనీసం అందరికీ ఆహారం దొరికే పరిస్థితి కూడా లేదుకదా?

మన ఆర్థిక వేత్తలు, విధాన కర్తలు ఒకవైపు మారెట్ సంస్కరణలు తీసుకురావాలను కుని, వ్యవసాయ రంగానికి ఒక పద్ధతి ప్రకారం ప్రాధాన్యత తగ్గిస్తూ వస్తున్నారు. కాని, దేశంలో ఆకలి కేకలు లేకుండా చేయాలంటే ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెట్టు బడులు కేటాయించాలి.. లేదా తీసుకురావాలి. నూతన సేద్య విధానాల్ని ఆవిష్కరించాలి. 'సబ్ కా సాథ్ సబ్‌కా వికాస్' అనేది నినాద ప్రాయంగా మిగిలిపోకుండా దానికి వాస్తవ రూపమియ్యా గలిగేది ఒక్క వ్యవసాయ రంగం మాత్రమే. ఆహారం అనేది గ్రామీణ ప్రజ లకు సంబంధించింది మాత్రమే కాదు. పట్టణ, నగర ప్రజలకు సంబంధించింది కూడా. అన్నం-రొట్టెలకే కాదు పిజ్జా-బర్గర్లకు కూడా ధాన్యం కావాలి. ఆధార్‌కార్డ్ లేనంత మాత్రా న ఆహారం అందించకుండా ఉండకూడదన్న విషయం ఆధార్‌చట్టం స్పష్టంగానే చెప్పింది.

మధ్యాహ్న భోజన పథకం - ప్రత్యేక పోషకాహార కార్యక్రమం - ఇంటి గ్రేటెడ్ చైల్డ్ డవలప్‌మెంట్ సర్వీసెస్-నేషనల్ ప్లాన్ ఆఫ్ ఏక్షన్ నూట్రిషన్- ప్రజా పంపిణీ వ్యవస్థ - జాతీయ ఆహార భద్రతా చట్టం - జాతీయ ఆరోగ్య మిషన్ వంటి అనేక కార్యక్రమాలు మన ప్రభుత్వం వారు అమలు చేశారు. కానీ, వాటిలో ఏ మాత్రం పురోగతి లేదు. ఆకలి సమస్యను అధిగమించాలంటే దేశంలో అనేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. అన్నిటికంటే మొదటిది డబ్బు, దైనందిన కార్యకలాపాలకు అవసరమైన శక్తిని పొందాలం టే కావల్సిన తిండి సమకూర్చుకోవాలి. అందుకు తగినంత డబ్బుండాలి. అయితే పేద ప్రజల్లో ఆదాయమే పెద్ద సమస్య. ఉదాహరణకు వ్యవసాయకూలీలు, భవన నిర్మాణ కార్మికులు, అట్టడుగు వర్గాల ప్రజలు, అనధికారరంగ శ్రామికుల విషయం చూద్దాం. వారికి వారి పనికి తగిన ఆదాయం అందడమేలేదు. మంచి ఆహారం ఎలా సంపాదించు కుంటారు. ఇటీవలి పేదరిక గణాంకాల ప్రకారం దేశ జనాభాలో సుమారు 22 శాతం మంది ఇప్పటికీ దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నారు. నోట్ల రద్దు తర్వాత అనధికార రంగ శ్రామికుల ఆదాయం దారుణంగా దెబ్బ తిన్న విషయం అందరికీ తెలిసిందే.

దేశంలో నిరుద్యోగం పెరిగిందని, సామాజిక అసమానత్వం పెచ్చరిల్లిందని అంతర్జాతీయ కార్మిక సంస్థ చేపట్టిన 2017 వరల్డ్ ఎంప్లాయిమెంట్ అండ్ సోషల్ ఔట్‌లుక్ రిపోర్ట్ తెలిపింది. ప్రభుత్వాలు వీటిపై దృష్టి పెట్టడం తక్షణం చేయాల్సిన పని.

సాధారణంగా ఏ మనిషైనా కోరుకునేది మంచి ఆరోగ్యం. ఆరోగ్యంగా బతకడం అవసరం. ముఖ్యంగా మనం ఏదైనా సాధించాలని పట్టుదలగా ప్రయత్నిస్తున్నప్పుడు - జబ్బు బారిన పడితే మన అనారోగ్యం మన లక్ష్యానికి ఆటంకం కలిగిస్తే ఆరోగ్యం విలువ అప్పుడు మరింతగా తెలిసొస్తుంది. మంచి ఆరోగానికి కావల్సినవన్నీ పుట్టినప్పటి నుంచీ అందుబాటులో ఉన్న వాళ్ళు తర్వాత కాలంలో కూడా ఎక్కువ కాలం ఆరోగ్యాన్ని, తమ లక్ష్యాల్ని సులభంగా సాధించుకుంటారు. బతుకుతారు. జీవితంలో అలాంటి సదుపా యాలు లేనివాళ్ళు కారణాలేవైనా వెనకబడిపోతారు. అనార్యోగం వల్ల కలిగే దుష్ప భావాలను వ్యక్తులు అర్థం చేసుకున్నట్లుగానే అంతర్జాతీయ సంస్థలు, జాతీయ ప్రభుత్వా లు కూడా తమతమ ప్రజల అనారోగ్యాల గురించి గుణపాఠాలు నేర్చుకుంటూ ఉండాలి.

ఆకలి, పోషకాహార లోపం ప్రజారోగ్యంపై తీవ్రమైన ప్రభావాల్ని చూపుతున్నాయి. మన దేశంలో ఈ సమస్య తీవ్రతకు సంబంధించిన గణాంకాలు భయం గొలుపు తున్నాయి. ఆహార వ్యవసాయ సంస్థ (THE FOOD AND AGRICULTURAL ORGANIZATION) నివేదిక ప్రకారం 2014-2016 వర్ష కాలంలో ప్రపంచంలో ఆకలితో అలమటించిన వారు పోషకాహార లోపం ఉన్నవారు మన దేశంలోనే ఎక్కువ మంది ఉన్నారని తేలింది. దేశ జనాభాలో 15 శాతం మంది అంటే సుమారు పందొమ్మిదిన్నర కోట్ల మంది తగినంత ఆహారం లేక పోవడం వల్ల తీవ్రమైన బాధలకు గురయ్యారు. అలాగే కొన్ని దుష్ప్రభావాలు పిల్లల్లోనూ కనిపించాయి. 2015-16 సంవత్సరంలో దేశ జనాభా స్థితిగతులపై జాతీయ కుటుంబ ఆరోగ్య అధ్యయనం NFHS&4 గణాంకాల ప్రకారం 6-59 నెలల మధ్య వయసు పిల్లల్లో యాభై ఎనమిది శాతం మంది పొరన్, విటమిన్, ఇతర పోషకాల లోపాల వల్ల రక్త హీనత (ANEMIA)తో బాధపడుతున్నారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల పిల్లల్లో తక్కువ బరువు వయసుకు తగిన శరీరం ఎదగకపోవడం, శుష్టించి పోవాడం ఎక్కువ గా కనిపిస్తున్నాయని జాతీయ ఆహార సంస పర్వే స్పష్టంచేసింది. దాని ప్రకారం ఐదేళ్ళలోపు పిల్లల్లో ఎదగ కుండా ఉన్న వారిలో 39 శాతం దళిత కుటుంబాలకు చెందిన వాళ్ళయితే 34 శాతం మంది గిరిజన కుటుంబాలకు చెందిన వాళ్ళు. మిగతా జనాభాలోని పిల్లల్లో ఇది వరుసగా 28 శాతం.

నిరుపేదలు మాత్రమే కాదు, మధ్య తరగతి, సంపన్న వర్గాల్లోనూ పోషకాహార లోపం విపరీతంగా కనిపిస్తోంది. అయితే అది ఆకలి వల్లకాదు. ఎక్కువ మొత్తంలో రెడీమేడ్ ఆహార పదార్థాల్ని తీసుకోవడం, కదలికలు లేకుండా, తగిన శారీరక శ్రమ, వ్యాయామం లేకపోవడం వల్ల ఊబకాయం వస్తూఉంది. వారి జీవనశైలిలో లోపాలు త లెత్తు న్నాయి. సమతుల ఆహారం లేక సమతులమైన ఆలోచనా విధానమూ లేక, బద్దకం పెరిగిపోయి, భారమంతా ఏదో ఓ దైవశక్తిపై వేసి, బతుకీడుద్దామనుకునేవారు కూడా ఇందులో ఉంటారు.

తలసరి ఆదాయం తక్కువగా ఉన్న కుటుంబాల, నిరక్షరాస్యతగల కుటుంబాలు, శుభ్రత పట్ల అవగాహనలేని కుటుంబాల పిల్లల్లో పోషకాహార లోపం అధికంగా ఉంది. ఇలాంటి కుటుంబాలు వారికి సామాజిక స్పృహ, వైజ్ఞానిక స్పృహ ఉండడం చాలా అరుదు. వీరు సులభంగా మోసపు.. దొంగ బాబాల.. స్వాముల బోధనలకు ఆకర్షితులవు తారు. కొద్దిపాటి డబ్బు అందించిన ఏ చోటా నాయకుడికైనా జైకొడతారు. దుష్ట శక్తులున్నాయని నమ్ముతుంటారు. క్షుద్ర పూజలు చేస్తుంటారు. వివేకవంతులై ఆలోచించ గలిగే శక్తి లేకపోవడం వల్ల సులభంగా మూఢ నమ్మకాలకు ఆకర్షితులవుతారు. సరైన పోషణ, ఆహారం లేక నీరసించి పోయే శరీరాలకు ఏదో ఒక ఆలంబనా, అసరాగా దైవ విశ్వాసాలు పనిచేస్తాయి. పైగా కుటుంబపరంగా, వంశపారం పర్యంగా వచ్చే, అంధ విశ్వా సాలు వారి మీద ఎక్కువ ప్రభావం చూపుతాయి. అట్లని సరైన ఆహారం తీసుకునే వారం తా అంధ విశ్వాసాలకు దూరంగా ఉంటున్నారా ? అంటే అదీ లేదు.. అందుకు మళ్లీ ఎన్నో కారణాలున్నాయి. ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో వారు 'లేని శక్తుల్ని' నమ్ము కోవడం జరుగుతోంది. జనాన్ని మభ్య పెట్టడానికి ధనవంతులు, పాలకులు కూడా లేని శక్తుల్ని నమ్ముతుంటారు. నమ్మినట్లు నటిస్తుంటారు.

చదువుకోగలిగినంత చదువుకుని, తినగలిగినంత తిని, నలుగురికి సహాయ పడే స్థితిలో ఉండి కూడా మూఢ నమ్మకాల చుట్టూ, దైవశక్తి చుట్టూ, మత విశ్వాసాల చుట్టూ ప్రదక్షిణలు చేసే ధనికులు కూడా మన సమాజంలో ఉన్నారు. వారిది వేరే పరిస్థితి. వారికీ ఈ అమాయక అనారోగ్య ప్రజానీకానికి, ఆకలితో అలమటించే జనానికీ పోలికలేదు. పేదరికంలో పీకలలోతు కూరుకుపోయిన వారికి ప్రభుత్వాలు అండగా నిలబడితే, వారిలోంచి చైతన్య వంతమైన యువత తయారవుతుంది. ఏమైనా మనిషి ఆరోగ్యంగా ఉంటేనేకదా ఆరోగ్యకరమైన, హేతుబద్ధమైన ఆలోచనలు వచ్చేది. అందువల్ల ఆకలి కేకలకు, పేదరికానికీ అంధ విశ్వాసాలకూ ఉన్న సంబంధాన్ని అధ్యయనం చేయాల్సిన అవసరం ఎంతైనా వుంది.

- ప్రొ. దేవరాజు మహారాజు
సుప్రసిద్ధ సాహితీవేత్త, బయాలజీ శాస్త్రవేత్త

వాతావరణాన్ని కుదిపేస్తున్న ఎల్‌నినో!

మనం దేశంలో, ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడుతున్న వాతావరణ పరిస్థితులు అటు అన్నదాతలను, ఇటు ప్రజలను వేధిస్తున్నాయి. తెలంగాణలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొని, సుమారు 19 జిల్లాల్లోని 376 మండలాల్లో లోటు వర్షపాతం నమోదైనట్లు గణాంకాలు చెబుతున్నాయి. దీని ప్రభావంతో ప్రధాన జలాశయాల్లో నీటిమట్టాలు తగ్గిపోతు న్నాయి. కృష్ణా, గోదావరి బేసిన్లలో ప్రవాహాలు తగ్గడంతో ప్రాజెక్టులు, నదులు, సరస్సులు, చెరువులు, కాలువలు, రిజర్వాయర్లలో నీటి నిల్వలు అడుగంటుతున్నాయి. భూగర్భ జలమట్టాలు కూడా మరింత లోతుకు పడిపోతున్నాయి.

ఈ పరిస్థితుల్లో అందుబాటులో ఉన్న ఉపరితల, భూగర్భ జలాలను పొదుపుగా వినియోగించడం, వృథాను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత. అరకొర వర్షాలతో వానకు వానకు మధ్య ఏర్పడే దీర్ఘ విరామాన్ని 'డ్రై స్పెల్' అంటారు. ఇలాంటి పరిస్థితులు సుమారు 327 మండలాల్లో ఏర్పడినట్లు తెలుస్తోంది. దీని ప్రభావంతో సాగు విస్తీర్ణం తగ్గడమే కాకుండా, సాగుచేసిన కొద్దిపాటి పంటలు కూడా నీరు లేక ఎండిపోతుండటంతో అన్నదాతల ఆశలు ఆవిరవుతున్నాయి.

ఈ పరిస్థితిని గమనించిన రాష్ట్ర ప్రభుత్వం కరువు ప్రభావాన్ని అంచనా వేసి, కేంద్ర సహకారం కోరేందుకు చర్యలు చేపట్టడం అభినందనీయం. కరువు పరిస్థితులపై సమగ్ర నివేదిక రూపొందించేందుకు మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి, కేంద్రం నుంచి ఆర్థిక సహాయం కోరాలని నిర్ణయించడం సరైన అడుగు. అయితే, కరువు ప్రభావాన్ని అధిగమించేందుకు క్షేత్రస్థాయిలో సహాయక చర్యలు తక్షణమే ప్రారంభించాల్సిన అవసరం ఉంది. ఇది కేవలం రైతు సమస్య మాత్రమే కాదు. తాగునీరు, సాగునీరు, విద్యుత్, ఆహార భద్రత, ప్రజారోగ్యం, పశుసంవర్ధక రంగం, గ్రామీణ ఆర్థిక

వ్యవస్థతో ముడిపడిన సమగ్ర సంక్షోభం. అందువల్ల ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో సమన్వయ చర్యలు చేపట్టాలి.

ప్రకృతి వైపరీత్యాల మధ్య అన్నదాతకు భరోసా ఎక్కడ? కష్టకాలంలో రైతుకు అండగా నిల బడటం ప్రభుత్వాల బాధ్యత. కరువు పరిస్థితు లను కేవలం గణాంకాలుగా కాకుండా రైతు కుటుం బాల జీవన సమస్యగా చూడాలి. కరువు ప్రభావిత మండలాల్లో పంట నష్టాన్ని వెంటనే శాస్త్రీయంగా అంచనా వేయాలి. పంట బీమా పరిహారం, ఇన్పుట్ సబ్సిడీ, రుణాల పునర్వ్యవస్థీకరణ, అవసరమైన చోట రుణ చెల్లింపులకు వెసులుబాటు కల్పించాలి.

కేంద్ర ప్రభుత్వం కూడా రాష్ట్రానికి అండగా నిలవాలి. కరువు ప్రభా వీత ప్రాంతాలకు తగిన ఆర్థిక సహాయం, పంటల నష్టానికి పరిహారం, రైతులకు మద్దతు, పంటలకు కనీస మద్దతు ధరపై కొనుగోలు భరోసా కల్పిం చాలి. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో సాగయ్యే పంటలను ప్రోత్సహిం చేందుకు అవసర మైన నిధులను సకాలంలో విడు దల చేయాలి. ఇది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కనీస బాధ్యత. వర్షాభావం తీవ్రత పెరుగుతున్న నేప థ్యంలో తాగునీటి సమస్య తలెత్తకుండా జలా శయాలు, చెరువులు, కుంటలు, బోర్లలోని నీటి నిల్వలపై ప్రభుత్వం మండలాల వారీగా ముం దస్తు అంచనా వేయాలి. అదే సమయంలో సాగు నీటి వినియోగం లో శాస్త్రీయ ప్రణాళిక అవసరం. అందుబాటులో ఉన్న నీటిని పంటల ప్రాధాన్యత ఆధారంగా వినియోగించాలి. చెరువుల పూడిక తీత, కాలువల మరమ్మతులు, వర్షపు నీటిసం రక్షణ, భూగర్భ జలాల పెంపునకు సంబంధించిన చర్యలను వేగవంతం చేయాలి. నీటి చుక్కను కాపాడితే రేపటి బతుకును కాపాడినట్లే.

వర్షాభావ పరిస్థితుల ప్రభావంతో ఉష్ణోగ్రతలు పెరగడం, ఉక్కపోత ఎక్కువ కావడం వంటి పరిస్థితులు ప్రజారోగ్యంపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసర మైన మందులు, అత్యవసర వైద్య సేవలను అందుబాటులో ఉంచాలి. వర్షాభావం కారణంగా విద్యుత్ వినియోగం కూడా పెరిగే అవకాశం ఉంది. తెలంగాణలో విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరిగిన నేపథ్యంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని తగిన విద్యుత్ కొనుగోలు, పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తికి ప్రాధాన్యం ఇవ్వాలి. రైతులు, ప్రజలపై కరువు కరాళనృత్యం చేస్తున్న వేళ తక్షణ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి అమలు చేయడం సమర్థ పాలనకు నిదర్శనం. ప్రభుత్వం ప్రకటించిన కరువు ప్రభా వీత మండలాల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి.

రైతులకు నష్టపరిహారం ఆలస్యం కాకుండా పారదర్శకంగా అందించాలి. తాగునీటి కొరత ఉన్న గ్రామాలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ సరఫరా ఏర్పాట్లు చేయాలి. పశువులకు మేత, నీరు అందించాలి. చెరువులు, కుంటల పరిరక్షణను అత్యవసర కార్యక్రమంగా చేపట్టాలి. వర్షపు నీటిని ఒడిసిపట్టే ప్రతి అవకాశాన్ని వినియోగించాలి.

కరువు ప్రకృతి వైపరీత్యమే కావచ్చు. కానీ దాని ప్రభావాన్ని తగ్గించడం మాత్రం పాలకుల బాధ్యత. ప్రకృతి హెచ్చరికను అవకాశంగా మలిచి, నీటి ప్రతి చుక్కను ఒడిసిపట్టి, రైతు ప్రతి అడు గుకు అండగా నిలిచి, ప్రజల జీవన భద్రతకు పటిష్టమైన పునాది వేయాల్సిన సమయం.

రాష్ట్ర-కేంద్ర ప్రభుత్వాల సమన్వయంతో ప్రతి రైతు కుటుంబాన్ని కాపాడే చర్యలు ఇప్పుడే ప్రారంభం కావాలి.

- మేకిరి దామోదర్
9573666650

నవదుర్గల ప్రత్యేకతలు

శరన్నవరాత్రుల సందర్భంగా దుర్గామాత ఆరాధన అనాదిగా ఆచరణలో ఉంది. దేవీ భాగ వతం, దుర్గ సప్తశతి, మార్కండేయ పురాణంలో దుర్గాదేవి మహాత్మ్యం వర్ణించ బడింది. 'ప్రథమం శైలపుత్రి ద్వితీయం బ్రహ్మచారిణీ! తృతీయం చంద్రఘంటేతి కూష్మాండేతి చతుర్థకమ్! పంచమం స్కంధ మాతేతి షష్టం కాత్యాయనీతి చ!

సప్తమం కాలరాత్రీతి మహా గౌరీతి చాష్టకమ్! నవమం సిద్ధిధాద్రీచ నవర్గ: ప్రకీర్తి తా! ఉక్తాన్యేతాని నామాని బ్రాహ్మణ ఇవ మహాత్మా!! దేవిని తొమ్మిది అవతారాలు తొమ్మిది దినాలు రూపానికి తగిన అలంకారాలతో, ఆ యుధాలతో నవదుర్గలుగా ప్రత్యేకంగా పూజిం చడం సంప్రదాయం. మొదటి రోజున 'శైలపుత్రి' దుర్గ నంది తన వాహనంగా కుడిచేత త్రిశూలాన్ని, ఎడమచేత పద్మపుష్పాన్ని ధరించి దర్శనమి స్తుంది. రెండోరోజు 'బ్రహ్మచారిణి'గా దేవి తపో దీక్షాధారిణిగా కన్పిస్తుంది. కుడిచేత రుద్రాక్షమాల ఎడమ చేత కమండలం ధరించి ఉంటుంది. మూడో రోజున దేవి 'చంద్రఘంట'గా పిలువ బడు తుంది. ఈ రూపంలో దేవిదశహస్తాలతో, పది చేతు లలో పది ఆయుధాలు, సింహవాహనారూఢయై ఉంటుంది. నాలుగో రోజున 'కూష్మాండ దేవి'గా కొలుస్తారు. సృష్టికి మూలమై చిద్విలాసంతో సృజించినది కావున వర్తుల విశ్వాన్ని కూష్మాండం, గుమ్మడికాయతో పోలుస్తూ, కూష్మాండ వ్యవహ రిస్తారు. ఎనిమిది చేతులు కలిగి ఉండే రూపమై నందున 'అష్టభుజ' అని కూడా అంటారు. ఏడు చేతుల్లోనూ వరుసగా విల్లు, బాణం, పద్మపుష్పం, అమృతకలశం,చక్రం..గద ధరించి, ఎనిమిదో చేతి లో రుద్రాక్షలతో దర్శనమిస్తుంది. ఐదవ రోజున 'స్కందమాత'గా దేవిలోకి ఖ్యాతి చెందింది. కార్తికే యుని తల్లిగా నాలుగు చేతులతో, ఊర్ధ్వ దక్షిణ హస్తంలో స్కంద బాలుడిని, అధోదక్షిణ హస్తంలో పద్మాన్ని, ఊర్ధ్వ వామ హస్తంలో ఆశీర్వాద ముద్ర ను, అధోదక్షిణ హస్తంలో పద్మాన్ని ధరించి, పద్మం పై కూర్చుని ఉంటుంది. అందుకే పద్మాసనం గా పిలుస్తారు. సింహవాహనగా దర్శనమిస్తుంది. ఆరవ రూపం 'కాత్యాయని' బంగారు ఛాయతో తళుకులీను తుంటుంది. కుడిచేయి ధైర్యస్థైర్యా లను కలిగించే రీతిలో ఉంటుంది. దిగువనున్న చేయి వరదాయిని ముద్రలో, ఎడమ వైపున ఉన్న పైచేయి ఖడ్గం, దిగువనున్న చేతిలో పద్మం ధరించి, సింహవాహనయై దర్శనమిస్తుంది. దుర్గాదేవి ఏడో రూపం 'కాళరాత్రి' నల్లగా, జుట్టు విరబోసుకుని, మెరుపుల కాంతులు వెద జల్లే గళముతో త్రినేత్రపై, నిప్పులు కక్కుతూ, జ్వాజ్వా ల్యమానంగా గార్ధభ వాహనా సీనయై దర్శనమిస్తుంది. కుడివైపు ఒకచేత అభయం కర ముద్ర, మరొక చేత తేజోపరాక్రమ దాయిని ముద్ర, ఎడమ వైపున పైచేత ఛురిక, మరొకచేత కొడవలి ధరించి భయానక కాళరాత్రి రూపేణ చెడుని ధ్వంసించే విలయ కారిణి ఈ మహిమా న్వితమూర్తి. ఎనిమిదవ రూపంలో 'మహాగౌరి' గా ధవళ ధావళ్య విలాసినిగా ప్రశాంతత, పరిశుద్ధతకు ప్రతీకగా, శ్వేతవస్త్రాంబర ధారిణియై నంది వాహ నంగా, కుడి వైపు పైచేత సర్వభయ హారిణి దిగువ చేత త్రిశూల ధారిణిగా ముద్రలు కన్పిస్తుంటే, ఎడమ వైపున ఢమరుకం పైచేత, దిగువ చేత వరదాయిని ముద్రతో దేవి దర్శనమిస్తుంది.

తొమ్మిదవదినాన మహర్నవమి నాడు నవదుర్గలలో చివరి రూపమైన 'సిద్ధిధాత్రి'గా దర్శనమిస్తుంది. అష్టసిద్ధులూ ప్రసాదించే సర్వశక్తిమయీ, సాక్షాత్తూ శివుని సాయుజ్యం ప్రసాదించ గలిగిన ఆదిశక్తిగా పూజలందుకునే తల్లి సిద్ధిధాత్రి. కుడివైపు పైచేతి లో ముద్గలం, దిగువ చేతిలో చక్రం, ఎడమవైపు పైచేతిలో పద్మం, దిగువ చేతిలో శంఖం ధరించి, పద్మాసనంలో సింహవాహినిగా దర్శనమి స్తుంది. పార్వతీదేవిని కనకదుర్గగా, అన్నపూర్ణగా, మహా లక్ష్మిగా,గాయత్రిగా,బాలాత్రిపుర సుందరిగా,రాజ రాజేశ్వరిగా,మహిషాసురమర్ధినిగా ఆరాధిస్తా రు.

- రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

13 కోట్ల ఓట్లు మాయం.. ఇది సవరణా?

అక్టోబర్ పదో తేదీన దేశ రాజధాని ప్రజాస్వామ్య దేశపు నగరంలా కాక, ముట్టడికి గురైన కోటలా కనిపించింది. కాక్రోచ్ జనతా పార్టీ జంతర్‌మంతర్ వద్ద నిరసన ప్రకటించ గానే ఢిల్లీ పోలీసులు అనుమతి నిరాకరించారు. రైల్వే బోర్డు ఉదయం నాలుగు నుంచి మధ్యాహ్నం రెండు వరకు ఢిల్లీ, హజ్రత్ నిజాముద్దీన్ స్టేషన్లకు రావాల్సిన కొన్ని రైళ్లను రద్దు చేసింది. యువత చేరకుండా ఏభై ఏడు మెట్రో స్టేషన్లను మూసివేయాలని పోలీసులు కోరారు. అంతకుముందు రోజే సుమారు వెయ్యి మందిని అదుపులోకి తీసుకున్నారు. వారిలో ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అతిశీ, సామాజిక ఉద్యమకారుడు యోగేంద్రయాదవ్ కూడా ఉన్నారు. ఒక శాంతియుత నిరసన ను ఆపడానికి రైళ్లను, మెట్రోలను నిలిపివేసే ప్రభుత్వం ఎవ రికి భయపడుతున్నట్లు? 'దేశాన్నంతా మూసేయండి, యువ తకు భయపడుతున్నట్లయితే' అని అభిజీత్ దిప్కే విసిరిన సవాలు వ్యంగ్యం కావచ్చు. కానీ అందులోని నిజం పాల కులను చెంపదెబ్బలా తాకాలి.

ఈ ఉద్యమానికి మూలం ఊహాగానం కాదు, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక వెలికితీసిన వాస్తవం. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో పదిహేను నెలల వ్యవధిలో ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి కనీసం పద్నాలుగు సార్లు రాతపూర్వకంగా అభ్యంతరాలు నమోదు చేశారని ఆ పత్రిక రాసింది. తమకు తెలియకుండానే నిర్ణయాలు, ఉత్తర్వులు జారీ అయ్యాయని, ఎన్నికల వివరాల కేంద్రీకరణ, దరఖాస్తు పత్రం ఆరులో మార్పులు నిబంధనల సవరణ లేకుండా చేయడం తగదని వారు పేర్కొన్నట్లు నివేదిక చెబుతోంది. దీనికి ఎన్నికల సంఘం ఇచ్చిన సమాధానం ఏమిటి? అవి భిన్నాభిప్రాయ పత్రాలు కావు, వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే అని. అన్ని నిర్ణయాలూ ఏకగ్రీవమని. అలా అయితే ఆ అభ్యంతర పత్రాలను బహిరంగపరచడానికి భయమెం దుకు? ఎన్నికల కమిషన్ ముగ్గురు సభ్యుల సంస్థ అని, ప్రధాన కమిషనర్ సమానుల్లో మొదటివాడు మాత్రమేనని 1995 నాటి సుప్రీంకోర్టు తీర్పు స్పష్టం చేసిందని ప్రతిపక్షం గుర్తు చేస్తోంది. అలాంటప్పుడు ఇద్దరు సభ్యుల అభ్యంత రాలను పక్కనపెట్టి ఒక్కరే ఉత్తర్వులు జారీ చేస్తే అది సంస్థాగత నిర్ణయం ఎలా అవుతుంది? అందుకే కాంగ్రెస్ దీన్ని 'అంతర్గత బుల్డోజర్' అంది. ఇక సంఖ్యల విషయానికి వస్తే, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ లెక్క ప్రకారం ముప్పై రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో పదమూడు కోట్లకు పైగా పేర్లు ముసాయిదా జాబితాల నుంచి తొలగించారు. బిహార్‌లో ఓటర్ల సంఖ్య 7.89 కోట్ల నుంచి 7.42 కోట్లకు పడిపోయిన ప్పుడు ప్రధాన కమిషనర్ దాన్ని 'జాబితా శుద్ధీకరణ' అని సంబరపడ్డారు. కానీ మూడో దశలో 6.18 కోట్ల పేర్లు తొల గించి, మరో 5.43 కోట్ల మందిని 'అనుమానాస్పదులు'గా గుర్తించి నోటీసులు ఇచ్చారని కాంగ్రెస్ చెబుతోంది. కాక్రోచ్

జనతా పార్టీ నాయకుడు దీప్కే ఒక లెక్క చెప్పారు. గత లోక్‌సభ ఎన్నికల్లో అధికార కూటమికి, ప్రతిపక్షాలకు మధ్య తేడా సుమారు రెండు శాతమైతే, తొలగించిన పేర్లు ఓటర్లలో పదమూడు, పద్నాలుగు శాతం ఉన్నాయి. మమతా బెనర్జీ పోటీ చేసిన భవానీపూర్‌లోనే యాభై వేల పైచిలుకు పేర్లు పోయాయని ఆయన అన్నారు.కానీ వాటిని నిరూపించాల్సిన బాధ్యత ఆరోపణ చేసినవారిది మాత్రమే కాదు. కోట్ల ఓట్లు తొలగించిన సంస్థ, ప్రతి తొలగింపుకూ కారణం చెప్పి, బాధితులకు ఆ పేర్లు బహిరంగ జాబితాలో చూపించగలగాలి.

ఇదే ప్రభుత్వం ఇంతకు ముందు ఏం చేసిందో గుర్తు చేసుకోవాలి. వైద్యప్రవేశ పరీక్ష ప్రశ్నపత్రం సామాజిక మాధ్యమం ద్వారా బయటకు రావడంతో పరీక్షల మధ్య కాలంలో డజనుకు పైగా విద్యార్థులు ప్రాణాలు తీసుకున్నారు. ముప్పై ఆరు రోజుల యువజన ఉద్యమం, పాతిక రోజులకు పైగా సోనమ్ వాంగ్చుక్ నిరాహార దీక్ష తర్వాత జూలై ఇరవై ఐదున విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. ఆ వెంటనే నిరసన ప్రదేశంలో నిలిపివేసిన ఇంట ర్నెట్‌ను ప్రభుత్వం పునరుద్ధరించింది. అంటే ఇంటర్నెట్ నిలిపివేత శాంతిభద్రతల కోసం కాదు.. ఒత్తిడి పెంచే సాధనం మాత్రమేనని ప్రభుత్వమే రుజువు చేసింది. జూలై ఇరవై మూడున ఎనిమిది గంటల పాటు నిరసన స్థలానికి కిలో మీటరన్నర పరిధిలో అంతర్జాలాన్ని కట్ చేసినప్పుడు, డిజిటల్ చెల్లింపులపై ఆధారపడే సామాన్యులు కూడా ఇబ్బంది పడ్డారు. ఆరు సంవత్సరాల పాటు ప్రపంచంలోనే అత్యధికంగా ఇంటర్నెట్ నిలిపివేసిన దేశంగా భారత్ నిలిచిం దని ఇంటర్నెట్ స్వేచ్ఛ సంస్థలు గుర్తు చేస్తున్నాయి.

అన్నపూర్ణా దేవిగా దర్శనం

కాట్రేనికోన అక్టోబర్ 13(మనం ప్రతినిధి): చిన్నకొత్తలంక గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ పట్టాభిరామ స్వామి ఆలయంలో కోలు వై యు న్న శ్రీ విజయ దుర్గ అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవంలో బాగంగా 3వ రోజు శ్రీ అన్నపూర్ణా దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. 3వ రోజు పూజ చేయించుకున్న దంపతులు పత్సమంట్ల భాస్కర వెంకటేశ్వర వర్మ, శ్రీ దేవి దంపతులు . మరియు సామూహిక కుంకుమ పూజలు కూడా నిర్వహించడం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ప్రసాద వితరణ జరిగింది.

పోషకాహార ఫలితాల సాధనలో వేగం పెంచాలి

సేవల నాణ్యత, శాఖల సమన్వయం, ఆధారబద్ధమైన కార్యాచరణకు ప్రాధాన్యం: మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

విశాఖపట్నం అక్టోబర్ 13 ; ఆంధ్రప్రదేశ్లో మహిళలు, పిల్లల పోషకాహార స్థితిని మెరుగుపరిచి, ఆశించిన ఫలితాలను వేగంగా సాధించేందుకు సేవల నాణ్యతను పెంచడంతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయాలని మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పిలుపునిచ్చారు. విశాఖపట్నంలో నోవాటెల్ లో మంగళవారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్లో పోషకాహార ఫలితాలను వేగవంతం చేయడం అనే రాష్ట్రస్థాయి సదస్సు ప్రారంభ సమావేశంలో మంత్రి ప్రసంగించారు. స్వర్ణాంధ్ర లక్ష్యం కేవలం ఆర్థిక అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకే పరిమితం కాదని, ఆరోగ్యవంతమైన తల్లులు, చక్కగా ఎదిగే పిల్లలు, సాధికారత పొందిన మహిళలు, బలమైన భవిష్యత్ తరాన్ని నిర్మించడం కూడా అంతర్భాగమని మంత్రి పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం, పోషకాహారం, విద్య, సామర్థ్యాల అభివృద్ధికి పెట్టుబడి పెట్టడం ద్వారా సంక్షేమ కార్యక్రమాల నుంచి మానవ వనరుల అభివృద్ధి దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. పిల్లల్లో పోషకాహార లోపాన్ని తగ్గించడంలో రాష్ట్రం సాధించిన పురోగతిని ప్రస్తావిస్తూ, అంగన్వాడీ సేవలను మరింత బలోపేతం చేయడంతో పాటు సేవల నాణ్యతను పెంచి, ఇంకా సేవలు అందని మరియు బలహీన వర్గాలకు చెందిన కుటుంబాలకు వాటిని చేరువ చేయాల్సిన అవసరం ఉందని మంత్రి స్పష్టం చేశారు.

రాష్ట్రంలో వేగంగా పెరుగుతున్న పట్టణీకరణ నేపథ్యంలో వలస కుటుంబాలు, పట్టణాల్లోని బలహీన వర్గాల అవసరాలకు అనుగుణంగా పట్టణ పోషకాహార సేవలను మరింత సరళంగా, సమర్థవంతంగా అందించే విధానాలను రూపొందించాలని సూచించారు. ప్రతి అర్హత కలిగిన తల్లి, బిడ్డకు అవసరమైన సేవలు అందేలా చూడటం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. కిశోర బాలికల ఆరోగ్యం, పోషకాహారం, సాధికారతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి పిలుపునిచ్చారు. రక్తహీనత నివారణ, ఆరోగ్యకరమైన ఆహారం, రుతుక్రమ ఆరోగ్యం, జీవన నైపుణ్యాలు, బాల్య వివాహాలు మరియు చిన్న వయసులో గర్భధారణ నివారణ, విద్య, భవిష్యత్ అవకాశాలపై సమగ్ర దృష్టి పెట్టాలని తెలిపారు. కిశోరి వికాసం, సఖి, యువ గ్రూపులు, బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ వంటి కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పోషకాహార సేవల్లో కేవలం ఎంతమందికి సేవలు అందించామనే అంశానికే పరిమితం కాకుండా, ఆ సేవల ద్వారా ప్రజల జీవితాల్లో ఎలాంటి మార్పు వస్తోందనే దానిపై దృష్టి పెట్టాలని మంత్రి పేర్కొన్నారు. ఇందుకోసం మెరుగైన పర్యవేక్షణ, సిబ్బంది సామర్థ్యాభివృద్ధి, డేటా వినియోగం అవసరమని, అదే సమయంలో క్షేత్రస్థాయి సిబ్బందిపై అదనపు పత్రాల నిర్వహణ భారం పడకుండా చూడాలని సూచించారు.

పోషకాహార ఫలితాల సాధనలో వివిధ ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, సమాజ ఆధారిత సంస్థలు, అభివృద్ధి భాగస్వాములు సమన్వయంతో పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సదస్సులో భాగంగా మార్గదర్శి - ఆంధ్రప్రదేశ్ న్యూట్రిషన్ అడ్వైజరీ గ్రూప్ ఏర్పాటు ద్వారా నిపుణులు, పరిశోధకులు, అనుభవజ్ఞులైన భాగస్వాముల నుంచి ఆధారబద్ధమైన సాంకేతిక సలహాలు పొందుతూ, రాష్ట్ర పోషకాహార విధానాలు, కార్యక్రమాల అమలు, సేవల పంపిణీని మెరుగుపరచనున్నట్లు తెలిపారు. భారత ప్రభుత్వం, నీతి ఆయోగ్ ఆమోదించిన ప్రపంచ బ్యాంకు సాంకేతిక సహకారంతో నిర్వహిస్తున్న ఈ సదస్సులో ప్రభుత్వ ప్రతినిధులు, నిపుణులు, పరిశోధకులు, అభివృద్ధి భాగస్వాములు పాల్గొని రాష్ట్రంలో పోషకాహార ఫలితాలను మెరుగుపరిచేందుకు ఆచరణాత్మక పరిష్కారాలపై చర్చిస్తున్నారు. ఈ సదస్సు ద్వారా ఐదు కీలక అంశాలపై ముందడుగు వేయాలని మంత్రి ఆకాంక్షించారు: బలమైన పట్టణ పోషకాహార వ్యూహం, కిశోర బాలికల సమగ్ర అభివృద్ధి, సేవల నాణ్యత మరియు ఫలితాల మెరుగుదల, శాఖల మధ్య సమన్వయం, ఆధారాలు-నూతన ఆలోచనలు-డేటా వినియోగం ద్వారా కార్యక్రమాల అమలు బలోపేతం జరగాలని అన్నారు.

సదస్సులో వెలువడే ఆచరణాత్మక సూచనలను రాబోయే ఒకటి నుంచి రెండు సంవత్సరాల్లో అమలు చేసే దిశగా కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మార్గదర్శి పుస్తకావిష్కరణ గావించారు. ఈ కార్యక్రమంలో మహిళా అభివృద్ధి స్త్రీ సంక్షేమవ్యఖ్వివ్నిస్పాల్ సెక్రెటరీ సూర్యకుమారి, డైరెక్టరు వేణుగోపాల్ రెడ్డి, ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు, మేఘాలయ అడిషనల్ చీఫ్ సెక్రెటరీ సంపత్కుమార్, తమిళనాడు ఐసిడిఎస్ మిషన్ డైరెక్టర్ కే.శాంతి, వీల్స్ గ్లోబల్ ఫౌండేషన్ కన్సల్టెంట్ రూపాల్ దళాల, తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్ పి.డి లు, పలుబస్వచ్చంద సంస్థల ప్రతినిధులు, డ్వాక్రా, మెప్మా మహిళలు పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లును సవరించిన ఏపీఈపీడీసీఎల్

అమలాపురం అక్టోబర్ 13(మనం ప్రతినిధి): డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం పల్లంకుర్రు గ్రామ పరిధిలోని చికురుమిల్లివారిపేటకు చెందిన విద్యుత్ వినియోగదారురాలికి జారీ అయిన అధిక మొత్తపు బిల్లును ఏపీఈపీడీసీఎల్ అధికారులు సరి చేసినట్లు ఏపీ ఈపీడీసీఎల్ ఎస్ ఈ బి. రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ ఈపీడీసీఎల్ అధికారిని బి రాజేశ్వరి మాట్లాడుతూ మీటర్ మార్పిడి సమయంలో పాత మీటర్ తుది రీడింగ్ తప్పుగా నమోదు కావడంతో రూ.45,816 బిల్లు జారీ అయింది. క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం బిల్లును రూ.921కు సవరించి, అక్టోబర్ 12న విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారని ఆమె తెలిపారు. 2025 డిసెంబరులో పాత మీటర్ స్థానంలో కొత్త స్మార్ట్ మీటర్ ఏర్పాటు చేసే సమయంలో వాస్తవ రీడింగ్ 895 యూనిట్లు కాగా, పొరపాటున 5,778 యూనిట్లుగా నమోదు చేశారు. దీంతో 4,883 యూనిట్ల వ్యత్యాసం ఏర్పడి, 2026 జనవరిలో అధిక బిల్లు జారీ అయింది. ఈ సమస్యపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి, బిల్లింగ్ రికార్డుల్లో పొరపాటును గుర్తించారు. అనంతరం బిల్లు సవరణకు ప్రతిపాదనలు సమర్పించగా, సంబంధిత నివేదిక ఆధారంగా బిల్లును సవరించి, క్రెడిట్ సర్దుబాటు ప్రక్రియ చేపట్టారు. సవరించిన బిల్లు వివరాలను వినియోగదారురాలికి తెలియజేశారు. ఈ సందర్భంగా సర్కిల్ ఎస్ఈ బి. రాజేశ్వరి మాట్లాడుతూ, విద్యుత్ బిల్లులు, మీటర్ రీడింగ్లు, విద్యుత్ సరఫరా తదితర సమస్యలు ఎదురైనప్పుడు వినియోగదారులు టోల్ఫ్రీ నంబర్ 1912కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేసుకొని పరిష్కరించుకోవచ్చని సూచించారు.

విద్యార్థులు చదువుకున్న విద్యాసంస్థకు మంచి పేరు తీసుకురావాలి: డిఎస్పి మేకా సుధాకర్

పాలకొల్లు, అక్టోబర్ 13(మనం ప్రతినిధి): విద్యార్థులు మంచి స్నేహితులను ఎంచుకుని, చెడు వ్యసనాలు దూరంగా ఉంటూ చదువుకున్న విద్యాసంస్థకు మంచి పేరు తీసుకువచ్చేలా భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని నర్సాపురం డిఎస్పి మేకా సుధాకర్ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు బిఆర్ఆర్ అండ్ జీకేఆర్ ఛాంబర్స్ డిగ్రీ మరియు పీజీ కళాశాల ఫ్రెషర్స్ డే స్వాగత్ ఉత్సవ వేడుక సభ కళాశాల అధ్యక్షులు కెవిఆర్ నరసింహారావు అధ్యక్షతన ఆ కళాశాల ప్రాంగణం లో మంగళవారం జరిగింది. ఈ సబకు డి. ఎస్. పి మేకా సుధాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తను విజయవాడ లైలా కళాశాలలో చదువుకుని ఇంతటి వాడినయ్యానని తెలిపారు. భవిష్యత్తును ఇచ్చిన విద్యాసంస్థను ఎప్పుడు మరవకూడదన్నారు. త్రిశూల వ్యూహం పేరుతో డ్రగ్స్, ట్రాఫిక్, సైబర్ నేరాలు పై పోలీసులు యంత్రాంగం దృష్టి పెడుతుందని తెలిపారు. ఈ ఈ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించను నట్లు తెలిపారు. సవాధ్యక్షుడు, కళాశాల కమిటీ చైర్మన్ కెవిఆర్ నరసింహారావు మాట్లాడుతూ తమ ఛాంబర్స్ కళాశాలలో డిగ్రీ లేదా పీజీ పూర్తి చేసిన ప్రతి విద్యార్థికి నూరు శాతం ఉపాధి కల్పించేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. దీనికోసం 37 కంపెనీలతో టై అప్ పెట్టుకున్నట్లు తెలిపారు. ఇతర విద్యా సంస్థ ల విద్యార్థుల కు కూడా ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అందర్నీ అలరించాయి. ఈ సభలో ఆదికవి నన్నయ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎన్ ఉదయభాస్కర్, సీఐ జి శ్రీనివాస్, ఎస్సై పృథ్వీరాజ్,ప్రిన్సిపాల్ డి వెంకటేశ్వరరావు, కె. వి సీతారామరాజు, రేపాక ప్రవీణ్ బాను, కటారి నాగేంద్ర కుమార్, ఏబి ఎస్ మూర్తి, ఎన్ సీతారామారావు, బిహెచ్ విశ్వనాథరాజు, నాలం శ్రీనివాస్ గుప్త, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు రేషన్ సరుకులు పంపిణీ

యు.కొత్తపల్లి అక్టోబర్ 13(మనం న్యూస్): ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా సముద్రంలో వేటకు వెళ్లలేక ఇళ్ల వద్దే ఉంటున్న తీర ప్రాంత మత్స్యకారులకు ప్రభుత్వం రేషన్ సరుకులను పంపిణీ చేస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం కూటమి నాయకుల ఆధ్వర్యంలో రేషన్ షాపుల ద్వారా మత్స్యకారులకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉప్పాడ, అమీనాబాద్, మూలపేట, పొన్నాడ పంచాయతీల పరిధిలోని అర్హులైన మత్స్యకారులకు బియ్యం, కందిపప్పు, పంచదార, వంటనూనె తదితర సరుకులను అందజేశారు. భారీ వర్షాల కారణంగా ఉపాధి కోల్పోయిన మత్స్యకార కుటుంబాలకు ఈ సరుకులు కొంతమేరకు ఉపయోగపడనున్నాయి.

మానవత్వం చాటుకున్న కిర్లంపూడి కోర్టు కానిస్టేబుల్

నడవలేని స్థితిలో ఉన్న వీఆర్వోను ఎత్తుకుని కోర్టులోకి చేర్చిన వైనం.. పలువురి ప్రశంసలు

కిర్లంపూడి అక్టోబర్ 13(మనం న్యూస్): కేవలం విధి నిర్వహణలోనే కాకుండా ఆపదలో ఉన్నవారికి సాయం అందించి మానవత్వాన్ని చాటుకోవడంలోనూ పోలీసు శాఖ ముందుంటుందని కిర్లంపూడి పోలీస్ స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ రాజాబాబు నిరూపించారు. ప్రత్తిపాడు కోర్టులో సాక్ష్యం చెప్పేందుకు వచ్చిన ఓ వీఆర్వో తీవ్ర అనారోగ్య సమస్యతో నడవలేని స్థితిలో ఉండటాన్ని గమనించిన కానిస్టేబుల్ రాజాబాబు ఏమాత్రం సంకోచించకుండా స్పందించారు. ఆయనను స్వయంగా చేతుల్లోకి ఎత్తుకుని వీల్ చైర్లో కూర్చోబెట్టి సురక్షితంగా కోర్టు హాలులోకి తీసుకెళ్లారు. సమయస్ఫూర్తితో స్పందించి మానవతా దృక్పథాన్ని చాటుకున్న కానిస్టేబుల్ రాజాబాబు ఔదార్యంపై న్యాయవాదులు, అధికారులు, స్థానికుల నుంచి సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

వన సంరక్షణ సమితులకు రూ.15,40,299 విలువైన చెక్కుల పంపిణీ

కాట్రేనికోన అక్టోబర్ 13(మనం ప్రతినిధి): కాట్రేనికోన మండలంలోని మగసానితిప్ప వన సంరక్షణ సమితి (వి ఎస్ ఎస్), మగసానితిప్ప కాలనీ వన సంరక్షణ సమితి, భైరవలంక వన సంరక్షణ సమితులకు అటవీ శాఖ ఆధ్వర్యంలో తోటలను అభివృద్ధి చేసినందుకు ఆర్థిక ప్రోత్సాహకంగా మొత్తం రూ.15,40,299 విలువైన చెక్కులను మంగళవారం అందజేశారు. ప్రభుత్వ విప్ మరియు ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) చేతుల మీదుగా, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అటవీ శాఖ అధికారి సమక్షంలో ఈ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అటవీ శాఖ అధికారి,ఎం వి ప్రసాద్, మత్స్య కార కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగిడి నాగేశ్వరరావు , దాట్ల పవన్ , దండుప్రోలు సత్యం ,లింగేశ్వర రావు , ఫారెస్ట్ రేంజ్ అధికారి సాయి కృష్ణ, రాతికాల సెక్షన్ అధికారి డి ఎస్ ఎన్ మూర్తి, సంగాని కృష్ణ, కాలాడి వీరబాబు, ఇతర కూటమి నాయకులు, వన సంరక్షణ సమితుల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రశాంత నిర్వహణకు పోలీసుల ముందస్తు చర్యలు

మండపం, అక్టోబరు 13 మనం ప్రతినిధి: రానున్న ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ ముందస్తు చర్యలు చేపట్టింది. కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పెద్దాపురం సబ్ డివిజనల్ పోలీసు అధికారి ఏ.బి.జి. తిలక్, ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. సూర్య అప్పారావు, అన్నవరం సబ్ ఇన్స్పెక్టర్ శ్రీహరిబాబు, పోలీసు సిబ్బంది శంఖవరం మండలంలోని హైపర్ సెన్సిటివ్ గ్రామమైన మండపాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలు, వాటి పరిసర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే చర్యలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



కాట్రేనికోన అక్టోబర్ 13 మనం ప్రతినిధి: ముమ్మిడివరం నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ప్రభుత్వ విప్, ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) అన్నారు. మంగళవారం కాట్రేనికోన మండలం నడవపల్లి గ్రామంలో మావుళ్ళమ్మ గుడి నుంచి నడవపల్లి పుష్కర ఘాట్కు వెళ్లే రహదారి నిర్మాణ పనులను రూ.1 కోటి 40 లక్షల వ్యయంతో చేపట్టేందుకు దాట్ల సుబ్బరాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధి వల్ల ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు రైతులకు, స్థానిక ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. పుష్కర ఘాట్కు వెళ్లే రహదారి నిర్మాణం పూర్తయితే భక్తులకు, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ ఓగూరి భాగ్య శ్రీ, మత్స్య కార కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగిడి నాగేశ్వరావు, మండల పార్టీ అధ్యక్షులు చెల్లి సురేష్, నడింపల్లి సుబ్బరాజు, దాట్ల పవన్ పి ఎస్ ఎన్ రాజు(విలేఖరి రాజు) ,విత్తనాల బుజ్జి, సుంకర పవిత్ర కుమార్, సుంకర బుజ్జి, కోటిపల్లి సత్యనారాయణ, బక్కి నాగేశ్వరావు, సువర్ణ జ్యోతి పోలవరపు వెంకట రమణ, వంగ దుర్గ బాబు,రవి వర్మ, పంచాయతీ రాజ్ డి ఈ ఈ రాధాకృష్ణ, కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

దళితుల అభివృద్ధే ఎస్సీ కమిషన్ లక్ష్యం

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు రావాడ సీతారాం

పరదేశివానిపాలెం, అక్టోబర్ 13(మనం న్యూస్): దళితుల సామాజిక, ఆర్థిక అభివృద్ధితో పాటు వారి హక్కుల పరిరక్షణే ఎస్సీ కమిషన్ ప్రధాన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు శ్రీ రావాడ సీతారాం తెలిపారు.పరదేశివానిపాలెం గ్రామానికి చెందిన రావాడ పైడయ్యకు 40 సంవత్సరాల క్రితం ప్రభుత్వం సర్వే నంబర్ 131/6లో రెండు ఎకరాల భూమిని మంజూరు చేసింది. కాలక్రమేణా భూమి మొక్కలతో నిండిపోవడంతో హద్దులు గుర్తించడం కష్టమైంది. దీంతో పైడయ్య కుటుంబ సభ్యులు ఎస్సీ కమిషన్ను ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో శ్రీ రావాడ సీతారాం గారు స్థానిక తహసీల్దార్ సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో భూమిని పరిశీలించి, అసలైన లబ్ధిదారులైన పైడయ్య కుటుంబ సభ్యులకు భూమిని అప్పగించేలా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఏయూ ఇన్చార్జి వీసీగా ఆచార్య పులిపాటి కింగ్ నియామకం

- ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

విశాఖపట్నం, మనం న్యూస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం (ఏయూ) ఇన్చార్జి ఉపకులపతిగా (వీసీ) విశ్వవిద్యాలయ ప్రస్తుత రెక్టార్ ఆచార్య పులిపాటి కింగ్ను నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జె. శ్యామలరావు జీవో ఆర్.టి నంబర్ 323ను విడుదల చేశారు.

అమెరికా పర్యటనలో రెగ్యులర్ వీసీ:

ఏయూ రెగ్యులర్ వీసీ ఆచార్య జి.పి. రాజశేఖర్ ఈ నెల 8వ తేదీ నుంచి 19వ తేదీ వరకు అమెరికాలో పర్యటిస్తున్నారు. అంతర్జాతీయ విద్యా సంస్థలతో సంయుక్త పరిశోధన ప్రాజెక్టులు, అధ్యాపక-విద్యార్థి మార్పిడి , అలాగే అత్యాధునిక సాంకేతిక ప్రోగ్రాములపై పరస్పర చర్చలు జరిపేందుకు ప్రభుత్వం ఆయన పర్యటనకు అధికారిక అనుమతి మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో, వీసీ పర్యటన పూర్తయ్యేంత వరకు విశ్వవిద్యాలయ పరిపాలనా బాధ్యతలను సజావుగా నిర్వహించేందుకు గాను రెక్టార్ ఆచార్య పులిపాటి కింగ్కు ఇన్చార్జి వీసీగా పూర్తి బాధ్యతలు అప్పగించినట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

కిర్లంపూడిలో జనసైనికుల ఆత్మీయ సమావేశం

కిర్లంపూడి అక్టోబర్ 13(మనం న్యూస్): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన, కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం కిర్లంపూడి మండల కేంద్రంలోని తోట గోపాలకృష్ణ కళ్యాణ మండపంలో నిర్వహించిన మండల స్థాయి జనసైనికుల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ, జగ్గంపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ శ్రేణులు అత్యంత క్రియాశీలకంగా ఉన్నాయని, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రతి గ్రామంలోని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అధిష్టానం ఆదేశాలకు అనుగుణంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో సన్నద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ పార్లమెంట్ నిర్వహణ దళ్ సభ్యులు మేడిబోయిన శ్రీను, జిల్లా సంయుక్త కార్యదర్శి సూరంపాలెం బాలు, సపోర్టింగ్ టీం సభ్యులు మండపాక శివ, అసెంబ్లీ కోఆర్డినేషన్ సమన్వయకర్తలు గవర సుధాకర్, చల్లా రాజ్యలక్ష్మి, ఐటీ కోఆర్డినేటర్ అరినే రాజేష్, కిర్లంపూడి నాయకులు చదలవాడ బాబి, మండల అధ్యక్షుడు గంధం ప్రభాకర్, దాడి చినబుజ్జి, రాజుపాలెం నాయకులు జోకా శ్రీను, తామరాడ ఎంపీటీసీ గోకేడ రాజా, నియోజకవర్గ నిర్వహణ దళ్ సభ్యులు మాదారపు వీరబాబు, కురుమల్ల నాగేశ్వరరావు, వేణుం రాంబాబు, వాసిరెడ్డి శ్రీను, అరినే అంబికా, మహిపాల గణేష్, మేడిబోయిన గంగాధర్, నాగబోయిన శివ, ఎల్వీవీ సత్యనారాయణ, పాఠంశెట్టి రమేష్, ఎలుబండి శివ, పాలెం బాబీ, కుంచె రాజు, తుంగపల్లి గోవింద్, కాయల మణికంఠ, మడుగుల బాబ్జి, గోకేడ ప్రసాద్, బోండా నందిబాబు, చిక్కాల భగవాన్, అంకం ఓం, ఆకుల నవీన్, అంకం వీరబాబు, పప్పల సతీష్, జువ్వల సీను తదితరులు పాల్గొన్నారు.

విశాఖలో 'ఆపరేషన్ గరుడ' మెరుపు దాడులు

మెడికేర్ ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్‌లో భారీగా గడువు ముగిసిన మందుల గుర్తింపు

ఎన్సీబీ, డ్రగ్స్ కంట్రోల్, ఈగల్ బృందాల సంయుక్త తనిఖీలు

ఎన్డీపీఎస్ స్టాక్ రిజిస్టర్ నిర్వహణలోనూ తీవ్ర లోపాలు

విశాఖపట్నం మనం న్యూస్ : నగరంలో నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న నార్కోటిక్ మందుల విక్రయాలపై ఉక్కుపాదం మోపేందుకు చేపట్టిన 'ఆపరేషన్ గరుడ'లో భాగంగా అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టారు. అక్కయ్యపాలెం మెయిన్ రోడ్డులోని ప్రముఖ హోల్సేల్ ఎన్ ఆర్ ఎక్స్ మందుల దుకాణమైన మెడికేర్ ఫార్మా డిస్ట్రిబ్యూటర్స్ పై డ్రగ్స్ కంట్రోల్ శాఖ, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (), విశాఖ ఈగల్ () బృందాలు సంయుక్తంగా మెరుపు దాడులు నిర్వహించాయి. ఈ సంయుక్త ఆపరేషన్లో విశాఖపట్నం ఈగల్ రీజినల్ ఆఫీసర్, అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, ఈగల్ ఇన్స్పెక్టర్ డా. ఖీ. కళ్యాణి, ఎన్ సి బి ఇన్స్పెక్టర్ కిరణ్ బాబు, డ్రగ్ ఇన్స్పెక్టర్ వి . అభి ప్రియ పాల్గొన్నారు. తనిఖీల్లో భాగంగా షాపులో నిల్వలు, రికార్డులను పరిశీలించగా పలు తీవ్రమైన నిబంధనల ఉల్లంఘనలు వెలుగుచూశాయి.

తనిఖీల్లో వెల్లడైన కీలక లోపాలు

విక్రయ నిల్వల్లోనే గడువు ముగిసిన 'రుమార్ఫ్' ఇంజెక్షన్లు:

షాపులో విక్రయానికి సిద్ధంగా ఉంచిన ఇతర మందులతో పాటే గడువు ముగిసిన 'రుమార్ఫ్' ఇంజెక్షన్లను నిల్వ ఉంచినట్లు గుర్తించారు. బ్యాచ్ నంబర్ 839922803 కలిగిన 170 ఆంప్యూల్స్ గడువు జూన్ 2025 నాటికే ముగిసినప్పటికీ, వాటిని విక్రయ స్టాక్లోనే ఉంచడం గమనార్హం.

ఆరేళ్లుగా తొలగించని 'ఫెంట్' ఇంజెక్షన్ల నిల్వలు:

దుకాణంలో ప్రత్యేకంగా నిల్వ ఉంచిన భారీ పరిమాణంలోని 'ఫెంట్' ఇంజెక్షన్లను అధికారులు గుర్తించారు. బ్యాచ్ నంబర్ 36416 కలిగిన 530 ఆంప్యూల్స్ మందుల గడువు ఫిబ్రవరి 2020 నాటికే ముగిసింది. గడువు ముగిసి ఇన్నేళ్లు గడుస్తున్నా నిబంధనల ప్రకారం వాటిని ఎందుకు నాశనం చేయలేదు, ఎందుకు తొలగించలేదో లిఖితపూర్వక వివరణ ఇవ్వాలని లైసెన్సుదారుని ఆదేశించారు.

అనకాపల్లి జిల్లా అభివృద్ధిలో వి ఎం ఆర్ డి ఎ కీలకపాత్ర

రూ.10 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు శ్రీకారం: కలెక్టర్ విజయ కృష్ణన్

అనకాపల్లి అక్టోబర్ 13: అనకాపల్లి నగర పరిధిలో వి ఎం ఆర్ డి ఎ అధ్వర్యంలో సుమారు రూ.10 కోట్ల తో చేపట్టిన అభివృద్ధి పనులకు మంగళవారం ప్రారంభోత్సవాలు జరిగాయి. అనకాపల్లి కొత్తూరు వద్ద వి ఎం ఆర్ డి ఎ రూ.5.40 కోట్ల తో అభివృద్ధి చేసిన తెలుగు తల్లి పార్కును ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, అర్బన్ ఫైనాన్స్ , ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద్ సత్యనారాయణ, గవర కార్పొరేషన్ చైర్మన్ ఎం సురేంద్ర జేసీ శ్రీ సూర్యమన్ పటేల్ లతో కలిసి, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలుగు తల్లి పార్కు ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వి ఎం ఆర్ డి ఎ ఓ ఎస్ డి కృష్ణ నాయక్, సి ఈ వినయ్ కుమార్, ఎస్ ఈ రాంబాబు, డి ఎఫ్ ఓ రమణమూర్తి, ఎఫ్ఆర్ఓ శీరీష, ఈఈ రామరాజు, డి.ఈ. మురళీకృష్ణ , జోనల్ కార్యాలయ డి.సి.ఒ. జవహర్లాల్ నెహ్రూ , ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

అనంతరం అనకాపల్లి తుంపాల వద్ద నూతనంగా రూ.4.40 కోట్ల తో నిర్మించిన కన్వెన్షన్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ గత రెండేళ్లలో వి ఎం ఆర్ డి ఎ ద్వారా సుమారు రూ.17 కోట్ల తో చేపట్టిన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు జరుపుకున్నామని, నిధులు మంజూరు చేసిన వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ కు, అధికారులకు అభినందలు తెలిపారు. మరిన్ని నిధులు మంజూరు చేసి, అనకాపల్లి జిల్లా ను మరింత తీసుకుతీర్చిదిద్దాలని కోరారు. కొత్తూరు వద్ద సుమారు రూ.5.40 కోట్లతో అత్యాధునిక హంగులతో అందరికి అవసరమైన సదుపాయాలతో పార్కును తీర్చిదిద్దటం జరిగిందన్నారు. అలానే తుంపాల వద్ద మధ్య తరగతి, పేదలు శుభ కార్యక్రమాలు జరిపేందుకు అవసరమైన సదుపాయాలతో అందరికి అందుబాటులో ఉండేలా కన్వెన్షన్ సెంటర్ ను అందుబాటులో తీసుకురావటం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

కేంద్రమంత్రి పదవికి ఎల్. మురుగన్ రాజీనామా

ఢిల్లీ, అక్టోబర్ 13 : కేంద్ర మంత్రి, రాజ్యసభ సభ్యుడు ఎల్.మురుగన్ తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు ప్రధాని మోడీకి లేఖ రాశారు. ప్రస్తుతం ఆయన కేంద్ర సమాచార ప్రసార శాఖ సహాయ మంత్రిగా ఉన్నారు. తమిళనాడులో భాజపా బలోపేతానికి పూర్తి సమయం కేటాయించాలని నిర్ణయించుకున్నట్లు ప్రధానికి రాసిన లేఖలో పేర్కొన్నారు. 'కూలీ కుటుంబం నుంచి వచ్చి కేంద్రమంత్రి వర్గంలో చోటు సంపాదించాను. ప్రధాని మోడీ నేతృత్వంలో భారత్కు సేవ చేయడం గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. ఇది జీవితంలో లభించిన గొప్ప అనుభూతి. ఇప్పుడు సొంత ప్రాంతానికి సేవ చేయాలనుకుంటున్నాను. వచ్చే లోక్సభ ఎన్నికల ముందు పార్టీ కార్యకర్తలతో కలిసి పనిచేయాలని కోరుకుంటున్నా. తమిళనాడులో పార్టీ బలోపేతానికి పూర్తి సమయం కేటాయించాలని నిర్ణయించుకున్నాను'' అని తన లేఖలో రాశారు.

జంతర్ మంతర్‌లో సీజేపీ నిరసనలు

ఢిల్లీ, అక్టోబర్ 13 : నిరసనలు, అలర్ల నేపథ్యంలో జంతర్ మంతర్ను ధర్నా వేదికగా డీనోటిపై చేస్తూ దిల్లీ పోలీసులు ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. అక్కడ ఎలాంటి ఆందోళనలు చేపట్టరాదని స్పష్టం చేశారు. ఈ క్రమంలో అక్కడ నిరసన చేపట్టేందుకు కాక్రోచ్ జనతా పార్టీ మంగళవారం యత్నించింది. దీంతో నిబంధనల ఉల్లంఘనకు పాల్పడినందుకు గానూ.. సీజేపీ నేతలు సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకా, అజింక్య శిందేలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

దీనికి సంబంధించిన వీడియోను సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఎక్స్ లో పోస్ట్ చేశారు. 'మా ప్రతిఘటనను నిషేధించడం మీకు సాధ్యం కాదు' అంటూ వ్యాఖ్యానించారు. ఈ పోస్టుకి ప్రధాని నరేంద్ర మోడీని ట్యాగ్ చేశారు. ఓటర్ల జాబితాల సవరణలో అక్రమాలు జరిగాయంటూ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసనలు జరుగుతోన్న నేపథ్యంలో దిల్లీలో భద్రతను కట్టుదిట్టం చేశారు. జంతర్ మంతర్, ఈసీ కార్యాలయం, పార్లమెంట్ హౌస్ వంటి ప్రాంతాల్లో కేంద్ర బలగాలను భారీగా మోహరించారు.

గంజాయి స్మగ్లింగ్ గుట్టురట్టు

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో భారీగా గంజాయి పట్టివేత

గీజర్‌లో దాచి తరలిస్తున్న 7.750 కిలోల గంజాయి సీజ్

పట్టుబడ్డ గంజాయి విలువ రూ. 2.71 కోట్లు అని అంచనా

బ్యాంకాక్ నుంచి వచ్చిన ప్రయాణికుడిని అరెస్ట్ చేసిన డీఆర్ఐ

హైదరాబాద్, మనం ప్రతినిధి : హైదరాబాద్ శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) అధికారులు భారీ మొత్తంలో గంజాయిని పట్టుకున్నారు. ఎలక్ట్రిక్ గీజర్‌లో దాచి అక్రమంగా తరలిస్తున్న 7.750 కిలోల హైడ్రోపోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ అంతర్జాతీయ మార్కెట్లో సుమారు రూ.2.71 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఈ గంజాయి తరలింపుపై పక్కా సమాచారం అందుకున్న డీఆర్ఐ హైదరాబాద్ జోనల్ యూనిట్ అధికారులు, అక్టోబర్ 12న బ్యాంకాక్ నుంచి వచ్చిన విమానంలో ప్రయాణించిన ఓ భారతీయుడిని అడ్డగించారు. అతని చెక్-ఇన్ బ్యాగేజీని తనిఖీ చేయగా, అందులో ఒక ఎలక్ట్రిక్ గీజర్ కనిపించింది. అనుమానంతో దాన్ని తెరిచి చూడగా, లోపల 73 ప్యాకెట్లలో పచ్చని పదార్థం బయటపడింది. అయితే, ఈ తనికీలలో బాగంగా..

నార్కోటిక్ డ్రగ్స్ డిటెక్షన్ కిట్‌తో పరీక్షించగా, అది గంజాయి అని నిర్ధారణ అయింది. దీంతో అధికారులు వెంటనే సదరు ప్రయాణికుడిని నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్ ట్రాన్సెన్స్ (ఎన్డీపీఎస్) యాక్ట్, 1985 ప్రకారం అరెస్ట్ చేశారు. సరుకును మొత్తం సీజ్ చేసి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. అంతర్జాతీయ మార్గాల ద్వారా హైదరాబాద్కు అధిక నాణ్యత గల గంజాయి స్మగ్లింగ్‌కు అరికట్టే ప్రయత్నాల్లో భాగంగా ఈ పట్టివేత జరిగిందని అధికారులు తెలిపారు. దర్యాప్తు కొనసాగుతున్నందున నిందితుడి వివరాలను ఇంకా వెల్లడించలేదు.

రామ్‌లీలాలో నిరసనలు చేయలేరు

డిసెంబర్ 29, 30, 31 తేదీలు తప్ప ఏడాదంతా బుక్కైన మైదాన్

ఛార్జీ కూడా ఎక్కువే.. రోజుకు రూ.1.21 లక్షలు

ఢిల్లీ, అక్టోబర్ 13 : నిరసనలకు వేదికగా నిలుస్తున్న జంతర్ మంతర్ ను తొలగించి.. రామ్ లీలా మైదానంతో పాటు బురారీ, సీబీడీ మైదానాలను కొత్త నిరసన వేదికలుగా పోలీసులు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే.. రామ్లీలా మైదానం ఈ ఏడాది డిసెంబరు 29, 30, 31 తేదీల్లో మాత్రమే బుకింగ్ కు అందుబాటులో ఉన్నట్లు అధికారులు తెలిపారు. 12 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ మైదానంలో దాదాపు 50 వేల మంది కూర్చోవచ్చు. ఒక్కరోజు బుకింగ్ కు రిఫండబుల్ సెక్యూరిటీ డిపాజిట్, పన్నులతో కలిపి రూ.1.21 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. రామ్లీలా మైదానాన్ని దిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎన్డీ) హార్టికల్చర్ విభాగం ద్వారా బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ముందుగా దిల్లీ పోలీసుల నుంచి ఎన్వోసీ తప్పనిసరి. ఈ వేదికను పూర్తిగా ఉచితంగా ఇస్తే మున్సిపల్ కార్పొరేషన్కు నష్టం వాటిల్లుతుందని చెప్పారు.

చెరువు నుంచి ప్రముఖ బహిరంగ వేదికగా..

గతంలో ఇక్కడ చెరువు ఉండేది. 1932లో రామ్లీలా ప్రదర్శనల కోసం దానిని పూడ్చి, చదును చేయడంతో ఆ పేరు వచ్చింది. ఆ తర్వాత రాజకీయ ర్యాలీలు, సభలకు ముఖ్యమైన వేదికగా మారింది. భారత్లో జమ్మూకశ్మీర్ పూర్తిగా విలీనం కావాలని కోరుతూ 1952లో జనసంఘ్ నేత శ్యామాప్రసాద్ ముఖర్జీ ఇక్కడే సత్యాగ్రహం ప్రారంభించారు.

1971లో పాకిస్థాన్ విజయం సాధించాక అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ర్యాలీ నిర్వహించారు. దిల్లీ ముఖ్యమంత్రిగా అరవింద్ కేజ్రీవాల్ మూడుసార్లు ఇదే మైదానంలో ప్రమాణ స్వీకారం చేశారు.

నవంబర్ 1న జాతీయ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష



ఈ నెల 12 నుంచే హాల్ టికెట్లు డౌన్‌లోడ్

హైదరాబాద్,అక్టోబర్ 13(మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో జాతీయ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ (ఎన్ఎంఎంఎస్) పరీక్షను నవంబర్ 1న నిర్వహించనున్నట్లు ప్రభుత్వ పరీక్షల సంచాలకుల కార్యాలయం వెల్లడించింది. ఈ పరీక్ష ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతుందని తెలిపింది. పరీక్షకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు సోమవారం నుంచి అధికారిక వెబ్సైట్ ద్వారా తమ హాల్టికెట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చని అభ్యర్థులకు సూచించింది.అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే సమయంలో ఉపయోగించిన యూజర్ ఐడీ, పాస్వర్డ్ ద్వారా హాల్టికెట్లను పొందవచ్చని అధికారులు పేర్కొన్నారు. విద్యార్థులకు ఎటువంటి సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే హాల్టికెట్లను డౌన్లోడ్ చేసుకుని, పరీక్ష కేంద్రం వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు.

పాకిస్థాన్లో పట్టాలు తప్పిన రైలు..

● ఆరుగురి దుర్మరణం

కరాచీ, అక్టోబర్ 13 : పాకిస్థాన్లోని పంజాబ్ ప్రావిన్సులో ఘోర రైలు ప్రమాదం జరిగింది. ఓ ప్యాసింజర్ రైలు పట్టాలు తప్పడంతో ఆరుగురు దుర్మరణం చెందారు. సుమారు 30 మంది గాయపడ్డారు. మంగళవారం ఉదయం కరాచీ నుంచి పెషావర్ వెళ్తున్న రెహమాన్ బాబా ఎక్స్ప్రెస్.. ముల్తాన్లోని షేర్ షా బ్రిడ్జి సమీపంలో పట్టాలు తప్పింది. 14 కోచ్లు పట్టాలు తప్పాయని అధికారులు తెలిపారు. రైల్వే ట్రాక్ను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

హూతీల దాడితో.. ప్యాలెస్‌లు మార్చుతున్న సౌదీ యువరాజు..!

అబుధాబి, అక్టోబర్ 13 : దశాబ్దకాలంలో ఎన్నడూ లేనివిధంగా సౌదీ అరేబియాపై హూతీ తిరుగుబాటుదారులు విరుచుకుపడుతున్నారు. దీంతో సౌదీ ప్రభుత్వం ఉలిక్కిపడింది. ఈ నేపథ్యంలో యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ ఎప్పుడు ఏ రాజభవనంలో ఉంటున్నారో తెలియని పరిస్థితి నెలకొంది. ప్రత్యేకంగా ఎంపిక చేసిన భద్రతా బృందం ఆయన్ను రక్షించేందుకు ఎప్పటికప్పుడు బంకర్లు, పటిష్ఠ భద్రత ఉన్న వేర్వేరు ప్యాలెస్లకు తరలిస్తోంది.

సౌదీలోని విమానాశ్రయాలు, ఇంధన మౌలిక సదుపాయాలు, నౌకామార్గాలే లక్ష్యంగా హూతీలు దాడులు చేస్తున్నారు. ఇటీవల రియాద్లోని అంతర్జాతీయ విమానాశ్రయంపై జరిగిన దాడిలో దాదాపు 13 మంది మృతి చెందగా.. 300 మందికిపైగా గాయపడ్డారు. అప్పటి నుంచి యువరాజుకు అందిస్తోన్న భద్రతను మరింత పెంచారు. అలాగే బహిరంగ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. గతవారం సౌదీలో రక్తదాన కార్యక్రమం జరిగింది. ఆ తర్వాత నుంచి ఆయన బహిరంగంగా ఎక్కడా కనిపించడం లేదని అంతర్జాతీయ మీడియా కథనం వెల్లడించింది. భద్రతాకారణాలరీత్యా ఆయన్ను ఒక రాజభవనం నుంచి మరొక రాజభవనం నుంచి తరలిస్తున్నారు. ఈ ప్యాలెస్లలో కట్టుదిట్టమైన భద్రత ఉండటమే గాకుండా.. క్షిపణి దాడులను తట్టుకునేలా బంకర్లు ఉన్నాయి. హూతీల వద్ద బాలిస్టిక్ క్షిపణులతోపాటు ప్రయాణ సమయంలోనే దిశ మార్చుకోగల అధునాతన మిసైల్స్ కూడా ఉన్నాయి. ఇవి సౌదీ అరేబియా ఉపయోగిస్తున్న పేట్రియాట్ ఇంటర్సెప్టర్లు, ఇతర రక్షణ వ్యవస్థలకు సవాల్ విసురుతుండటంతో సౌదీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది.

హూతీల దాడి మహమ్మద్ బిన్ సల్మాన్పై ఒత్తిడి పెంచుతోంది. సౌదీని చమురు ఆధారిత ఆర్థిక వ్యవస్థగానే ఉంచకుండా వైవిధ్యతను తీసుకురావాలని ప్రతిష్టాత్మక ప్రణాళికతో ఆయన ముందుకు సాగుతున్నారు. ఆ ప్రణాళికకు హూతీల దాడులు సవాలు మారాయి. పర్యాటకంగానూ సౌదీ ఆశయాలను, పెట్టుబడి ప్రాజెక్టులను ప్రమాదంలో పడేస్తున్నాయి. ఇలాంటి కాపాడుతుందనుకున్న మిత్రదేశం అమెరికా హ్యాండివ్వడం, మక్కా ఒప్పందం అక్కరకు రాకపోవడంతో సౌదీ పరిస్థితి ఇప్పుడు గందరగోళంగా మారింది.

ట్రంప్‌పై పెట్టుబడి..

మస్క్‌కు రూ.66 లక్షల కోట్ల లాభం

అమెరికా సెనెటర్ బెర్నీ సాండర్స్

వాషింగ్టన్, అక్టోబర్ 13 : భారత్లో స్టార్లింక్ ఉపగ్రహ ఇంటర్నెట్ సేవలకు అనుమతుల జాప్యంపై ప్రపంచకుబేరుడు ఎలాన్ మస్క్ చేస్తోన్న విమర్శలు కలకలం సృష్టిస్తున్నాయి. ఇప్పుడు ఆయనపై అమెరికా సెనెటర్ బెర్నీ సాండర్స్ ఎదురుదాడి చేశారు. డొనాల్డ్ ట్రంప్ అధ్యక్ష ఎన్నికల ప్రచార సమయంలో మస్క్ 290 మిలియన్ డాలర్లు ఖర్చు చేశారని దుయ్యబట్టారు.

''ఆ ఖర్చుకు ఫలితం లభించింది. ఆ తర్వాత ఆయన సంపద 696 బిలియన్ డాలర్లు (రూ.66 లక్షల కోట్లు) పెరిగి ప్రపంచంలోనే తొలి ట్రిలియనీర్గా మారారు'' అని సాండర్స్ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. ''కానీ మస్క్ ఇక్కడితో ఆగలేదు. కాంగ్రెస్ (అమెరికా పార్లమెంట్)లో రిపబ్లికన్ల పట్టు కొనసాగించేందుకు మస్క్ 366 మిలియన్ డాలర్లు ఖర్చు చేస్తున్నారు. మస్క్ను ఆపండి.. కుబేరుల రాజ్యానికి ముగింపు పలకండి'' అని సాండర్స్ మండిపడ్డారు.

భారత దేశంలో తన స్టార్లింక్ శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను ప్రారంభించకుండా కొందరు సంపన్నులు అడ్డుకుంటున్నారని

మస్క్ ఆరోపించిన సంగతి తెలిసిందే. తద్వారా వారు భారత్లో తమ గుత్తాధిపత్యాన్ని కాపాడుకోవాలని చూస్తున్నట్లు విమర్శించారు. బీజేపీ ప్రచారాన్ని సామాజిక మాధ్యమాల్లో ముమ్మరం చేయడానికి అవసరమైన నిధుల్ని రిలయన్స్తో సంబంధం ఉన్న కంపెనీ సమకూర్చిందంటూ మీడియా కథనాలను షేర్ చేశారు. ఇప్పుడు మస్క్ను ఉద్దేశించి సాండర్స్ అలాంటి విమర్శలే చేయడం గమనార్హం.

మళ్లీ దాడులు చేస్తే... కేబుల్స్, డేటా సెంటర్స్‌ను టార్గెట్ చేస్తాం

● అమెరికాకు ఇరాన్ వార్నింగ్

టెహ్రాన్, అక్టోబర్ 13 : టెహ్రాన్ అమెరికా మళ్లీ తమపై దాడులు మొదలుపెడితే, ఈసారి కేబుళ్లు, డేటా సెంటర్లు, ఏఐ కేంద్రాలతోపాటు ఇతర సైట్లను లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ హెచ్చరించింది. పశ్చిమాసియా యుద్ధాన్ని ముగించటానికి హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరవటానికి జరుగుతున్న చర్చల్లో అమెరికా చేసిన తాజా ప్రతిపాదనలు ఏమాత్రం సరిపోవని తెలిపింది. ఈ మేరకు ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ చీఫ్, మాజీ కమాండర్ మోహ్సెన్ రెజాయ్ మాట్లాడుతూ.. ఒప్పందం విషయంలో అమెరికా మరికొన్ని అంశాలపై ముందు స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఒకవేళ మళ్లీ యుద్ధం తీవ్రస్థాయికి చేరితే ఈ ప్రాంతంలోని కేబుల్స్, డేటా సెంటర్లు, ఏఐ కేంద్రాలతోపాటు ఇతర సైట్లపై దాడులు చేస్తామని రెజాయ్ హెచ్చరించారు.

హర్మూజ్‌లో నౌకలపై దాడులు

హర్మూజ్ జలసంధి ప్రాంతంలో రెండు వాణిజ్య నౌకలపై జరిగిన దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ దాడుల్లో



ఎంటీ పెట్రో డాల్ఫిన్ నౌకలోని ఇద్దరు భారతీయ నావికులు గల్లంతయ్యారు. మరో నౌక ఎంటీ వాల్తేరూపై గుర్తుతెలియని క్షిపణి పడటంతో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. తక్షణమే ఉద్రిక్తతలు తగ్గించాలని విదేశీ వ్యవహారాల శాఖ పిలుపునిచ్చింది. చర్చలు, దౌత్య మార్గాల ద్వారా కొనసాగుతున్న ఈ ఘర్షణలకు పరిష్కారం కనుగొనాలని తెలిపింది. వాణిజ్య నౌకలు, నావికులు, పౌర మౌలిక సదుపాయాలపై దాడులను తక్షణమే నిలిపివేయాలని స్పష్టం చేసింది.

ఆమ్రపాలి పిటిషన్‌పై హైకోర్టు తీర్పు రిజర్వ్

హైదరాబాద్, అక్టోబర్ 13 : ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలి దాఖలు చేసిన పిటిష్ను తెలంగాణ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. ఆమ్రపాలిని తెలంగాణకు బదిలీ చేయడాన్ని కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ (క్యాట్) సమర్థించింది. ఈ తీర్పుపై హైకోర్టు స్టే విధించింది. ఉన్నత న్యాయస్థానం తీర్పును.. అదే కోర్టులో ఆమ్రపాలి సవాల్ చేశారు. తాజాగా వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. రాష్ట్ర విభజన నేపథ్యంలో ఆమ్రపాలిని ఏపీ క్యాడర్కు కేటాయించగా.. ఆమెను తెలంగాణ క్యాడర్కు కేటాయించాలంటూ రెండు రాష్ట్రాల ప్రభుత్వాలకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. కేంద్రం జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ ఆమ్రపాలి క్యాట్లో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై క్యాట్ విచారణ చేపట్టి తీర్పు వెలువరించింది. ఆమ్రపాలిని ఏపీకి కేటాయిస్తూ కేంద్రం జారీ చేసిన ప్రొసీడింగ్స్ను రద్దు చేస్తూ ఆమెను తెలంగాణకు కేటాయించాలని ఆదేశాలు జారీ చేసింది. దీనిపై గతంలో హైకోర్టు స్టే విధించింది.

డీలర్ల సమస్యలన పరిష్కరించాలని తాసిల్దార్‌కు వినతి

ఎమ్మిగనూరు అక్టోబర్ 13 మనం న్యూస్ : పట్టణంలోని రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దీవి లీల మాధవరావు పిలుపుమేరకు మంగళవారం రేషన్ డీలర్లు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ అందజేశారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ల పట్టణ అధ్యక్షులు మహబూబ్ బాషా, జిల్లా ఉపాధ్యక్షులు ఆనంద్. పట్టణ ఉపాధ్యక్షులు ఈరన్న డీలర్ల ప్రతినిధులు మాట్లాడుతూ డీలర్ల న్యాయమైన డిమాండ్లను, సమస్యలను వెంటనే పరిష్కరించాలని డీలర్లను అన్ని విధాల ఆదుకోవాలని హితువు పలికారు .

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన క్యూఆర్ కోడ్ విధానం ఇటు కార్డు దారులకు, ఇటు డీలర్లకు, ఇటు లారీ హమాలీలకు తీవ్ర జాప్యం జరగడంతో పాటు కొన్ని బ్యాగులకు స్కానింగ్ జరగక ఆ బ్యాగులు కార్డు దారులకు పంపిణీకి నోచుకోక ప్రతి గ్రామంలో ప్రతి వార్డుల్లో సమస్యలు నెలకొన్నాయి దీంతో డీలర్ల ఇబ్బందులు చెప్పాల్సిన అవసరం లేదు. దీనికి తోడు పనికి తగ్గ గౌరవేతనం లేక, కమిషన్లు చాలక, సక్రమంగా తూకాలు అందక, గతంలో ఇచ్చిన గన్ని బ్యాగుల డబ్బులు అందక, గన్ని బ్యాగుల లో పనిచేసే డీలర్లకు 2019, జీవో నెంబర్. 5 వెంటనే అమలు చేయాలి. మట్టి ఖర్చులకు రూ. 15000 ఇవ్వాలి. ఈఎస్ఐ సౌకర్యం లేక, తీవ్రఇబ్బందుల కు గురి అవుతున్నారు . కమిషన్ రూ. 200 పెంచాలి, డోర్ డెలివరీ కి అదనపు సర్వీస్ చార్జీలు ఇవ్వాలి, డీలర్ సహాయకునికి సేవా రుసుము క్రింద రూ. 5000, గ్రామీణ పట్టణ ప్రాంతాల అద్దెలు రూ 5000, రూ .7500 చెల్లించాలి, డీలర్ల సంక్షేమ నిధి, పెన్షన్, ఇన్సూరెన్స్, ఈఎస్ఐ సదుపాయం ద్వారా డీలర్ కుటుంబాలకు రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం అందించే విధంగా వెసలు బాటు కల్పించా లన్నారు, 1955 ఎసెన్షియల్ కమాం డిటి యాక్ట్ మరియు పిడిఎస్ కంట్రోల్ యాక్ట్ ప్రకారం ఆతరైజేషన్ డీలర్ ను రేషన్ షాప్ లోన మాత్రమే సరుకులను అమ్మాలి. రేషన్లైజేషన్ విధానాన్ని అమలు చేయాలి. డీలర్లకు సమాన కార్డులు, సమానమైన అలాట్మెంట్ ఇచ్చి సమాన కమిషన్ విధానాన్ని అమలు చేయాలి .న్యాయమైన డిమాండ్లకు ప్రతి డీలర్ 15వ తారీకు కర్నూల్ కలెక్టర్ కార్యాలయంలోనీ పై తెలిపిన సమస్యలతో కూడిన వినతి పత్రాలను జాయింట్ కలెక్టర్ కు అందించగలరు. ఈ కార్యక్రమాన్ని కూడా ప్రతి డీలర్ పాల్గొని జయప్రదం చేయగలరు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి, తాయప్ప ,ట్రెజరరీ ఖాజాముద్దీన్, రఖీబ్, సాజిదుల్లా, వెంకటేశప్ప, చంద్రశేఖర్, ఆదమలి, మధు, మన్సూర్, వెంకటరాముడు, రామకృష్ణ, శాంత శీన, అబ్బాస్ , గంగన్న, రాము, రాబియా, శివ తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణాదేవి అలంకారంలో శ్రీ సుంకులా పరమేశ్వరి అమ్మవారు

నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన తాలూకా సీఐ చంద్రబాబు నాయుడు, ఎస్ఐ అఖిల్ కుమార్

కె. నాగలాపురం, అక్టోబర్ 13 (మనం న్యూస్): కర్నూలు జిల్లా గూడూరు మండలం కె. నాగలాపురం గ్రామంలో కొలువైన శ్రీ సుంకులా పరమేశ్వరి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు మంగళవారం ఉదయం ఆలయంలో హోమాలు నిర్వహించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో తాలూకా సీఐ చంద్రబాబు నాయుడు, ఎస్ఐ అఖిల్ కుమార్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ రాధాకృష్ణ, ఆలయ వైస్ చైర్మన్ గోపాల్ రెడ్డి, మండల అధ్యక్షులు సురేష్, తిరుపాల్, యుగేందర్ వారికి స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు.

అన్నపూర్ణాదేవిగా అమ్మవారి అలంకరణ

నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు సాయంత్రం శ్రీ సుంకులా పరమేశ్వరి అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా అలంకరించారు. విశేష అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారిని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది.

పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు

ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రాధాకృష్ణ, వైస్ చైర్మన్ గోపాల్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తలారి సుజాత, లబ్బు అనిత, ఎం. మద్దమ్మ, ఏరకలి మద్దమ్మ, గ్రామ పెద్దలు తిరుపాల్, సుంకన్న, వేద పండితులు ప్రసాద్ శర్మ, ఆలయ అర్చకులు జయ్యన్న, అశోక్, నాగసుంకన్న, ఆలయ సిబ్బంది కేశవ తదితరులు పాల్గొన్నారు.

నగదు బ్యాగ్ అప్పగింత

మహానంది, అక్టోబర్13,మనంన్యూస్ఃి మహానందీశ్వర స్వామివారి దర్శనార్థమై వచ్చిన భక్తుల బ్యాగ్ ను గుర్తించి అప్పగించిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. అంబేత్కర్ కోనసీమ కు చెందిన విజయ్ కుమార్ దంపతులు స్వామి అమ్మవార్ల దర్శనార్థమైం వచ్చారు. పుణ్యకోన్లేరులో స్నానం చేస్తుండగా బ్యాగ్ చోరీకి గురైంది. స్థానిక హోమ్ గార్డ్ కు సమాచారం అందించడంతో సమీపంలోనే గుర్తించి భక్తులకు టెంపుల్ ఇన్స్పెక్టర్ మల్లయ్య అద్వర్యం లో అప్పగించారు. బ్యాగ్ లో 7వేలు నగదు ఉన్నట్లు బాధితులు తెలిపారు.పోయిన బ్యాగ్ వెతికి అప్పగించిన హోమ్ గార్డ్ కోటయ్య కు, దేవస్థానం అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానా తప్పదు

- నగర ప్రజలకు కమిషనర్ చల్లా ఓబులేసు పిలుపు
- అపరిశుభ్రతతో ప్రజారోగ్యానికి ముప్పు

కర్నూల్ కార్పొరేషన్, (మనం న్యూస్): నదులు, కాలువలు, నీటి ప్రవాహ మార్గాలు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా నగర ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పిలుపునిచ్చారు. మంగళవారం కేసీ కెనాల్లోని వినాయక ఘాట్, రాజ్విహార్, వై. జంక్షన్, బిర్లా కాంపౌండ్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యతని, చెత్తను ఇష్టానుసారంగా పడేయడం వల్ల పర్యావరణ కాలుష్యంతో పాటు ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడుతుందని తెలిపారు. నదులు, కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇతర చెత్త వేయడం వల్ల నీటి ప్రవాహానికి ఆటంకం కలగడమే కాకుండా పరిసరాలు అపరిశుభ్రంగా మారి దోమలు, ఈగలు వృద్ధి చెందే ప్రమాదం ఉందన్నారు. దీనివల్ల ప్రజలు వివిధ అనారోగ్య సమస్యలకు గురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం కేసీ కెనాల్లో నీటి ప్రవాహం లేని నేపథ్యంలో, నిల్వ ఉన్న నీటిలో చెత్తాచెదారం వేయడం వల్ల ప్రజారోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని తెలిపారు. ప్రజలు తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. అదేవిధంగా బహిరంగ ప్రదేశాలు, రోడ్ల పక్కన, నదులు, కాలువల్లో చెత్త వేస్తూ పరిసరాలను కలుషితం చేసే వారిపై నిబంధనల ప్రకారం జరిమానాలు విధిస్తామని కమిషనర్ హెచ్చరించారు. ఈ తరహా చర్యలను పర్యవేక్షించేందుకు కెమెరాలు ఉన్నాయని తెలిపారు. నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దేందుకు నగరపాలక సంస్థ చేపడుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు ఫరుక్, జిలానీ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో కూటమి నాయకులు కలసి విజయ డంక మోగిస్తాం

డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి

బేతంచేర్ల అక్టోబర్ 13 (మనం న్యూస్) : పట్టణంలోని జి ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో పట్టణ మండల కూటమి నాయకులు కార్యకర్తలతో స్థానిక సంస్థల ఎన్నికలపై డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేందుకు నాయకులు కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని ప్రతి గ్రామం వార్డులో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం

చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ బిజెపి నాయకుల సారథ్యం లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తూ బడుగు బలహీన వర్గాలలో ప్రభుత్వం సహకారం అందిస్తుందని మహిళలకు ప్రాధాన్యత కల్పించే ఈ కూటమి ప్రభుత్వం ప్రజల ఆదరణ ఉందని వైసీపీ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి హేళన మాటలు మాట్లాడుతున్నారన్నారు. ఈ సమావేశంలో బుగ్గన ప్రసన్న లక్ష్మి ఉన్న ఎల్ల నాగయ్య బుగ్గన ప్రభాకర్ రెడ్డి పోలూరు రాఘవరెడ్డి భీమేష్ రెడ్డి రవీంద్ర నాయక్ రూబెన్ పట్టణ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కురువల సత్తా చాటండి!

గూడూరు, అక్టోబర్ 13 (మనం న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికల్లో కురువ కులస్థులు ఐక్యంగా ఉండి తమ సత్తా చాటాలని ఉమ్మడి కర్నూలు జిల్లా కురువ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. కురువ కులస్థులపై జరుగుతున్న దాడులను వారు ప్రస్తావిస్తూ, సమాజంలోని ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉండి తమ హక్కుల పరిరక్షణకు, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కర్నూలు జిల్లా గూడూరు మండల కేంద్రంలోని శ్రీ భీరప్పస్వామి దేవాలయంలో మంగళవారం మండల కురువ సంఘం అధ్యక్షుడు కె. కృష్ణ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి కర్నూలు జిల్లా కురువ సంఘం అసోసియేట్ అధ్యక్షుడు గుడిసె శివన్న, జిల్లా ఉపాధ్యక్షుడు ధనుంజయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కె. రంగస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కురువ కులస్థుల సమస్యల పరిష్కారానికి సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కె.సి. నాగన్న, నగర అధ్యక్షుడు తవుడు శ్రీనివాసులు, జిల్లా నాయకులు బి.సి. తిరుపాల్, వెంకటేశ్వర్లు, పెంచికలపాడు యుగంధర్తో పాటు గూడూరు మండలానికి చెందిన కురువ కులస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అన్నపూర్ణేశ్వరి మాతా నమోస్తుతే

మహానంది, అక్టోబర్13,మనంన్యూస్: సమస్త మానవాళికి ఆకలి తీర్చే అన్నపూర్ణేశ్వరి దేవిగా శ్రీకామేశ్వరీ అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.దేవి నవరాత్రులలో భాగంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం యగశాలలో దాతలు పాల్గొనగా ఈఓ శ్రీనివాస రెడ్డి ఆదేశాల మేరకు వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, శాంతారాం బట్,హనుమంతు శర్మల ఆధ్వర్యంలో ఋత్వికులు, అర్చకులు గణపతి పూజ,

పుణ్యాహవాచనం, అనుజ్ఞ, దీక్షాధారణ, ఋత్విక్వారున, అఖండ దీప స్థాపన, అగ్నిప్రతిష్టాపన, నవదుర్గ కలశ స్థాపన, తదితర పూజలను నిర్వహించారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన సింహవాహణం పై చంద్రఘంట అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మౌళీశ్వర రెడ్డి, పాలక మండలి సభ్యులు, ఏ ఈఓ మధు, సూపర్డెన్స్ శశిధర్ రెడ్డి, సుబ్బారెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ మల్లయ్య, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ , ఎంఎస్పీ సన్నాహక సమావేశం

సి బెళగల్, అక్టోబర్ 13 మనం న్యూస్: సి.బెళగల్ మండల కేంద్రంలో మంగళవారం నాడు కోడుమూరు నియోజకవర్గం లోని సి బెళగల్ గ్రామంలో మంత్రాల నియోజకవర్గ ఇన్చార్జి ముగీత్ ప్రతాప్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు ఇన్చార్జి గిడ్డయ్య మాదిగ వారి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్

మానవతా ఉద్యమాల పెద్దదిక్కు , ఆరోగ్యశ్రీ పథకం ప్రదాత , వర్గీకరణ విజేత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు , కర్నూలు జిల్లా ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఇన్చార్జ్ దుమ్ము చిన్న వెంకటేశ్వర్లు మాదిగ , నియోజకవర్గ ఇన్చార్జ్ బండారి హనుమంతు మాదిగ గారి సూచన మేరకు

సి బెళగల్ మండలం లో గ్రామ యువకులు ప్రకాష్ , సాల్మన్ , జాన్ అధ్యక్షతన , గ్రామ పెద్దలు భీమన్న , యంకప్ప , తప్పెట రంగన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలను గ్రామ స్థాయిలో పునర్నిర్మాణం కోసం మండలం లో మాదిగ పెద్దలు , యువకులు , విద్యావంతులు , ఎమ్మార్పీఎస్ నాయకులు పూర్తి స్థాయిలో పని చేద్దామని మంత్రాలయం నియోజకవర్గ ఇన్చార్జ్ ముగతి ప్రతాప్ కుమార్ , ఎమ్మిగనూరు ఇన్చార్జ్ ఎం సీ గిడ్డయ్య మాదిగ బెళగల్ మండలం స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం లో పిలుపునిచ్చారు .

గ్రామాలాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

మంత్రాలయం , అక్టోబర్ 13,మనం న్యూస్ : గ్రామాలాభివృద్ధే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని మంత్రాలయం టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మాధవరం నుంచి

యం.తాండ వరకు 6 కిలోమీటర్ల కు రూ1.95 కోట్ల వ్యయంతో మంజూరైన ఆర్ అండ్ బి రహదారి నిర్మాణానికి స్థానిక నాయకులతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి దార్శనికత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజా సంక్షేమ లక్ష్యం, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మంత్రి శ్రీ నారా లోకేష్ బాబు నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత లభిస్తోందని , అదే స్ఫూర్తితో మంత్రాలయం నియోజకవర్గ అభివృద్ధికి మేము కూడా నిరంతరం కృషి చేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం మాజీ జెడ్పిటిసి ఆర్ లక్ష్మయ్య, జిల్లా అధికార ప్రతినిధి చావిడి వెంకటేష్, మాలపల్లి , వీరేష్, మరియు టీడీపి గ్రామ నారాయణ నాయక్ , నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

రుద్రవరంలో పల్లె పండుగ 3.0

కర్నూలు, అక్టోబర్ 13 (మనం న్యూస్): గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పల్లె పండుగ 3.0 కార్యక్రమాన్ని చేపట్టిందని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పేర్కొన్నారు. మంగళవారం కర్నూలు మండలం రుద్రవరం గ్రామంలో నిర్వహించిన పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో ఆయన పాల్గొని, నూతనంగా నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ను ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.11,085 కోట్లతో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా కోడుమూరు నియోజకవర్గంలోని కోడుమూరు, సి. బెళగల్, గూడూరు మండలాల్లో రూ.7.65 కోట్ల వ్యయంతో గ్రామీణ రహదారులు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కోడుమూరు నియోజకవర్గ డీఈ కరెన్న, వైద్య సిబ్బంది, కర్నూలు మండల టీడీపీ కన్వీనర్ బుర్ర వెంకటేష్ నాయుడు, బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్చార్జిలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గాయత్రి దేవి అలంకారం

ఆలయ పురవీధులలో వాహనంపై ఊరేగింపు

బేతంచేర్ల అక్టోబర్ 13 (మనం న్యూస్) : మండల పరిధిలో ఆర్ఎస్ రంగాపురం గ్రామం సమీపంలో స్వయంబుగా వెలిసిన ఘన మద్దిలేటి నరసింహ స్వామి వారి దేవస్థానం డిప్యూటీ కమిషనర్ ఎం. రామాంజనేయులు ధర్మకర్తల మండలి చైర్మన్ ఎల్ల నాగయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో మూడో రోజు గాయత్రి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఆలయ పురవీధుల లో వాహనంపై ఊరేగింపు నిర్వహించారు ఈ వేడుకల్లో ధర్మకర్తల మండలి సభ్యులు వేద పండితులు అర్చక స్వాములు మరియు భక్తులు పాల్గొన్నారు.

బీసీలకు 40 శాతంతో కూటమి ప్రభుత్వం భరోసా

నాయి బ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాలకవీటివిజయకుమార్

కర్నూల్ కార్పొరేషన్ (మనం న్యూస్): బీసీల రిజర్వేషన్లను వైసీపీ ప్రభుత్వం కోత విధిస్తే కూటం ప్రభుత్వం 40 శాతానికి పైగా రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తూ బీసీలకు భరోసా ఇస్తుందని నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పాలకవీటి విజయకుమార్ అన్నారు బలహీన వర్గాల సంక్షేమ అభివృద్ధి ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా పునాధలు వేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాతే రాష్ట్రంలో బలహీన వర్గాలకు ప్రత్యేక గుర్తింపు లభించింది అని చెప్పారు గత గొడ్డలి ప్రభుత్వం పాలనలో బీసీల స్థానిక సంస్థల రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించారని విమర్శించారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వంలో చిత్తశుద్ధితో చేసిన ప్రయత్నాలు ఫలితంగా కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థ ఎన్నికలలో బీసీలు 40 శాతం పైగా రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే చర్యలు తీసుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ నాయకులు బిసి నాయకులు పాల్గొన్నారు.

మళ్లీ ఒక్కటైన పృథ్వీషా.. నటి ఆకృతి

భారత యువ క్రికెటర్ పృథ్వీ షా, నటి ఆకృతి అగర్వాల్ మళ్లీ ఒక్కటయ్యారు. కొన్ని వారాల కిందట నిశ్చితార్థాన్ని రద్దు చేసుకున్న ఈ జంట.. తాజాగా బంధాన్ని కొనసాగించాలని నిర్ణయించుకుంది. ఈ విషయాన్ని ఆకృతి ఇన్‌స్టాగ్రామ్ వేదికగా వెల్లడించారు. సన్నిహితుల మాటలు విని తప్పుగా ఆలోచించానని, పృథ్వీతో నేరుగా మాట్లాడకుండా నిశ్చితార్థాన్ని రద్దు చేసుకోవడం తన పొరపాటని అంగీకరించారు. తన నిర్ణయంతో అతడికి కలిగిన బాధకు బాధ్యత వహిస్తున్నట్లు ఆమె రాసుకొచ్చారు.

''ఇటీవల ఇద్దరం మాట్లాడుకున్నాం. పరస్పరం అర్థం చేసుకున్న తర్వాత మళ్లీ కలవాలని నిర్ణయించుకున్నాం. మా వ్యక్తిగత జీవితాన్ని గౌరవించండి. మా నిర్ణయంపై ఊహాగానాలు ప్రచారం చేయొద్దు'' అని ఆకృతి అభిమానులను కోరింది. పృథ్వీ షా సైతం ఆకృతి పోస్టును షేర్ చేశాడు. టాలీవుడ్ నటి ఆకృతి అగర్వాల్తో మార్చి 8న పృథ్వీ షా ఎంగేజ్మెంట్ జరిగింది. అయితే భవిష్యత్తు లక్ష్యాలు ఇద్దరివీ వేరువేరుగా ఉన్నాయని చెబుతూ తాము విడిపోతున్నట్లు ఆకృతి సెప్టెంబరులో ప్రకటించిన విషయం తెలిసిందే.

ఏఐ దుర్వినియోగంపై శ్రియ శరణ్ ఫైర్

గత కొద్ది కాలంగా ఏఐ టెక్నాలజీ హీరోయిన్ల పాలిట శాపంగా మారుతోంది. కొంతమంది కేటుగాళ్లు పలు హాట్ వీడియోలను నెట్టింట షేర్ చేస్తూ సంచలనం సృష్టిస్తున్నారు. దీనిపై ఇప్పటికే ఎంతో మంది హీరోయిన్లు ఆవేదన వ్యక్తం చేయగా.. తాజాగా, హీరోయిన్ శ్రియా శరణ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సాంకేతికత పేరుతో కొందరు ఆకతాయిలు హీరోయిన్ల ఫోటోలను క్రియేట్ చేస్తూ ఆన్ లైన్ లో వదులుతున్న తీరుపై ఆమె స్పందించారు. తాను కూడా ఈ ఏఐ మార్ఫింగ్ బాధితురాలినేనని చెప్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆన్ లైన్ లో తన మార్ఫింగ్ ఫోటోలు చక్కర్లు కొట్టడంపై శ్రియ మాట్లాడుతూ.. కొన్నిసార్లు ఆ ఫొటోలు చూస్తే అసలు అక్కడ ఉన్నది నేనేనా అని తనకు కూడా నవ్వొస్తుందని సరదాగా అన్నారు.

మన శరీర భాగాల సైజులను ఇష్టమొచ్చినట్లు మార్చేయడం, మనం వేసుకున్న డ్రెస్సులను ఏఐ సాయంతో మాయం చేయడం లాంటివి చేస్తుంటారని తెలిపారు. ఇలాంటి పిచ్చి పనులను చూసి మొదట్లో తేలిగ్గా తీసుకున్నప్పటికీ, రోజురోజుకూ ఇది చాలా విసుగు తెప్పిస్తోందని, అసలు ఇది పద్ధతే కాదని ఆమె మండిపడ్డారు. ఏఐ టెక్నాలజీ వల్ల ఎన్నో లాభాలు ఉన్నప్పటికీ, దానివల్ల జరిగే నష్టాలు కూడా అంతే ప్రమాదకరంగా ఉంటాయని శ్రియ హెచ్చరించారు. టెక్నాలజీ అనేది ప్రతిసారీ ఒకలా ఉండదని, కాలం మారుతున్న కొద్దీ ఇలాంటి సరికొత్త సమస్యలతో ఎలా జీవించాలో లేదా వాటిని ఎలా ఎదుర్కోవాలో మనం నేర్చుకోవాల్సిందేనని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం శ్రియ చేసిన వ్యాఖ్యలు నెట్టింట హాట్ టాపిక్ గా మారాయి.

'నువ్వు నాతో పడుకోవాల్సిందే..'

సౌత్ డైరెక్టర్‌పై నటి సంచలన వ్యాఖ్యలు.!

నటి నీతి టేలర్ తాజాగా తనకు సినీ పరిశ్రమలో ఎదురైన చేదు అనుభవాన్ని ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది. ఓ దక్షిణాది దర్శకుడు తనను అసభ్యకరమైన రీతిలో సంప్రదించాడని ఆమె పేర్కొంది. ఆ ఘటన తర్వాత తాను సినిమాల్లో నటించకూడదని నిర్ణయించుకున్నానని తెలిపింది.

'ఆ మాటలు విని షాక్ కు గురయ్యాను'

'దక్షిణాదిలో తాను కేవలం రెండు సినిమాల్లో మాత్రమే నటించాను. మొదటి సినిమాకు దర్శకత్వం వహించిన వ్యక్తే రెండో సినిమాకూ నన్ను సంప్రదించారు. మొదటి సినిమా పూర్తయిన తర్వాత ఆ దర్శకుడు ఫోన్ చేసి.. సినిమాలో నటించాలంటే నాతో లైంగిక సంబంధం పెట్టుకోవాలని.. 'నాతో పడుకోవాలి' అన్నట్లుగా అన్నాడు. ఆ మాటలు విని షాక్ కు గురయ్యాను. ఆ పరిస్థితుల్లో ఎలా స్పందించాలో కూడా అర్థం కాలేదు.

ఆ దర్శకుడిని వెంటనే బ్లాక్ చేశానని తెలిపింది. అనంతరం తన తల్లికి ఫోన్ చేసి జరిగిన విషయాన్ని చెప్పాను' అని వెల్లడించింది. ఈ ఘటన తర్వాత ఇకపై సినిమాల్లో నటించకూడదని నిర్ణయించుకున్నానని తెలిపింది. కాగా నీతి టేలర్ తెలుగులో 'మేం వయసుకు వచ్చాం' సినిమాలో నటించింది. తాజాగా ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు సినీ పరిశ్రమలో మరోసారి చర్చకు దారితీశాయి.

సౌతాఫ్రికాను మట్టికరిపించిన ఆస్ట్రేలియా

సౌతాఫ్రికాతో తొలి టెస్టులో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. ఆతిథ్య జట్టును ఏకంగా 214 పరుగుల తేడాతో మట్టికరిపించింది. మ్యాచ్ ఆరంభంలో తడబడ్డా అనూహ్య రీతిలో పుంజుకుని బవుమా బృందానికి ఊహించని షాకిచ్చింది.

కాగా ప్రపంచ టెస్టు చాంపియన్షిప్ 2025-27 సీజన్ లో భాగంగా మూడు టెస్టులు ఆడేందుకు ఆసీస్ జట్టు సౌతాఫ్రికా పర్యటనకు వెళ్లింది. ఇందులో భాగంగా డిఫెండింగ్ చాంపియన్ ప్రొటీస్-రన్నరప్ కంగారూ జట్ల మధ్య శుక్రవారం తొలి టెస్టు మొదలైంది.

డర్బన్ వేదికగా టాస్ గెలిచిన ఆసీస్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే, ఆరంభంలో ప్రొటీస్ బౌలర్లు నిప్పులు చెరగడంతో కేవలం 124 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయి కంగారూలు కష్టాల్లో పడ్డారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మ్యాట్ రెన్షా వీరోచిత శతకంతో అదరగొట్టాడు. మొత్తంగా 397 బంతులు ఎదుర్కొని 21 ఫోర్లు, ఒక సిక్స్ బాది 190 పరుగులు చేసిన రెన్షా.. తృటిలో డబుల్ సెంచరీ మిస్సయ్యాడు.

ఇక కెప్టెన్ ప్యాట్ కమిన్స్ (43) రెన్షాకు సహకారం అందించాడు. ఫలితంగా ఆసీస్ తొలి ఇన్నింగ్స్ 390 పరుగులు చేసి ఆలౌట్ అయింది. సౌతాఫ్రికా బౌలర్లలో వియాన్ ముల్డర్ నాలుగు, మార్కో యాన్సెన్ మూడు వికెట్లతో సత్తా చాటగా.. అన్రిచ్ నోర్జే రెండు, సైమన్ హార్మర్ ఒక వికెట్ తీశారు.

అనంతరం బ్యాటింగ్ మొదలుపెట్టిన సౌతాఫ్రికా.. తొలి ఇన్నింగ్స్ 284 పరుగులకే చాపచుట్టేసింది. డేవిడ్ బెడింగ్హామ్ (49), ట్రిస్టన్ స్టబ్స్ (32), సైమన్ హార్మర్ (35 నాటౌట్), కేశవ్ మహారాజ్ (34), వియాన్ ముల్డర్ (30) చెప్పుకోదగిన స్కోర్లు చేశారు. కంగారూ జట్టు బౌలర్లలో కెప్టెన్ కమిన్స్ మూడు వికెట్లు తీయగా.. మిచెల్ స్టార్క్, జోష్ హాజిల్వుడ్, నాథన్ లియాన్ తలా రెండు.. బ్యూ వెబ్స్టర్ ఒక వికెట్ పడగొట్టారు.

ఇక తొలి ఇన్నింగ్స్ 106 పరుగుల ఆధిక్యం సంపాదించిన ఆసీస్.. రెండో ఇన్నింగ్స్ను 314/6 వద్ద డిక్లేర్ చేసింది. మ్యాట్ రెన్షా (82) రెండో ఇన్నింగ్స్లోనూ ఆకట్టుకోగా.. నిక్ మాడిసన్ (48), బ్యూ వెబ్స్టర్ (39 నాటౌట్) రాణించారు. ఈసారి నోర్జే, మహారాజ్ చెరో రెండు వికెట్లు తీయగా.. మార్కో యాన్సెన్, సైమన్ హార్మర్ తలా ఒక వికెట్ పడగొట్టారు.

చేతులెత్తేసిన ప్రొటీస్ జట్టు

కాగా ఆసీస్ విధించిన 421 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించలేక సౌతాఫ్రికా చేతులెత్తేసింది. ఆసీస్ బౌలర్ల ధాటికి తాళలేక రెండో ఇన్నింగ్స్ 206 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్ ఐడెన్ మార్క్రమ్ (75), వన్డెన్ బ్యాటర్ బెడింగ్హామ్ (46) రాణించగా.. ముల్డర్ 29, యాన్సెన్ 35 పరుగులు చేయగలిగారు.

మిగిలిన వాళ్లంతా సింగిల్ డిజిట్ స్కోర్లకే పరిమితమయ్యారు. బవుమా, స్టబ్స్, వెరియెన్నె, మహారాజ్ ఒక్కో పరుగు చేయగా.. రియాన్ రికెల్టన్ 2, నోర్జే 4 పరుగులు చేశారు. హార్మర్ డకౌట్ అయ్యాడు.

ఆసీస్ బౌలర్లలో జోష్ హాజిల్వుడ్ ఆరు వికెట్లతో చెలరేగి ప్రొటీస్ బ్యాటింగ్ ఆర్డర్ పతనాన్ని శాసించగా.. మ్యాట్ రెన్షా రెండు, స్టార్క్, కమిన్స్ తలా ఒక వికెట్ పడగొట్టారు. ఈ విజయంతో ఆసీస్ మూడు టెస్టుల సిరీస్లో 1-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. ప్రొటీస్-ఆసీస్ మధ్య ఆదివారం మొదలయ్యే రెండో టెస్టుకు గెబెర్హ వేదిక.



రోహిత్, కోహ్లీ మాత్రమే ఆడితే సరిపోదు: మహమ్మద్ కైఫ్

''2027 వన్డే ప్రపంచకప్ లో భారత్ విజయం సాధించాలంటే స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలపైనే ఆధారపడితే సరిపోదు. బౌలింగ్, ఫీల్డింగ్ విభాగాలను పటిష్ఠం చేసుకోవడం చాలా కీలకం'' అని మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ అభిప్రాయపడ్డాడు. వన్డే ప్రపంచకప్ టోర్నీకి రో-కో ఎంపికపై సుదీర్ఘంగా చర్చ జరుగుతోన్న వేళ కైఫ్ ఈ వ్యాఖ్యలు చేశాడు.

''దక్షిణాఫ్రికా లో పరిస్థితులు ఇప్పుడు చాలా మెరుగయ్యాయి, అక్కడ బ్యాటింగ్ కు అనుకూలించే పిచ్ లే ఎక్కువగా ఉన్నాయి. కాబట్టి.. బౌలర్లు మ్యాచ్ లను శాసిస్తారని అనుకోవడం లేదు. నా ఉద్దేశంలో బ్యాటర్లదే ఆధిపత్యం. అలాంటి పరిస్థితుల్లో అత్యుత్తమ బౌలర్లు ఉన్న జట్టే బాగా రాణించగలదు'' అని కైఫ్ పేర్కొన్నాడు.

రోహిత్, కోహ్లీ జట్టుకు కీలకమైన ఆటగాళ్లని.. అయితే ప్రపంచకప్ గెలవాలంటే వారితో పాటు ఇతర ఆటగాళ్లూ రాణించాలని కైఫ్ తెలిపాడు. 2003 ప్రపంచకప్ టోర్నీలో భారత్ ఫైనల్కు చేరిన సందర్భాన్ని అతడు గుర్తుచేశాడు. ఆ టోర్నీలో సచిన్, యువరాజ్ సింగ్, రాహుల్ ద్రవిడ్, వీరేంద్ర సెహ్వాగ్ బ్యాటింగ్ లో మంచి ప్రదర్శన చేశారని చెప్పారు. బౌలింగ్లో ఆశిష్ నెహ్రా, జహీర్ ఖాన్, శ్రీనాథ్ కీలకపాత్ర పోషించారని గుర్తుచేశారు. విదేశాల్లో ప్రపంచకప్ గెలవాలంటే సమష్టి ప్రదర్శన అవసరమని కైఫ్ అభిప్రాయపడ్డాడు.

బాలీవుడ్‌లో తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్న బేబమ్మ

'ఉప్పెన' సినిమాతో ఇండస్ట్రీకి వచ్చి బాక్సాఫీస్ ను షేక్ చేసి, ఓవర్ నైట్ లోనే కుర్రకారు గుండెల్లో గూడు కట్టుకున్న క్యూట్ బ్యూటీ కృతి శెట్టి. ఆ తర్వాత తెలుగు, తమిళ భాషల్లో పలు చిత్రాల్లో నటించారు. అయితే వరుస అవకాశాలు దక్కించుకున్నప్పటికీ సరైన హిట్ అందుకోలేకపోయింది. ఇక ఇటీవల విష్ణు శివన్ దర్శకత్వంలో 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' సినిమాలో నటించిన ఈ ముద్దుగుమ్మ భారీ డిజాస్టర్ ను చవిచూసింది. ప్రస్తుతం జయం రవి సరసన 'జీనీ' అనే భారీ చిత్రంలో నటిస్తున్నారు. ఇదిలా ఉంటే.. తాజాగా, కృతి శెట్టికి సంబంధించిన ఓ వార్త నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఈ భామ, ఇప్పుడు బాలీవుడ్ లోకి తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నట్లు టాక్. ఒక రొమాంటిక్ లవ్ స్టోరీతో హిందీ ఇండస్ట్రీలో అడుగుపెడుతున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ను ప్రముఖ దర్శకుడు రోహిత్ శెట్టి వద్ద సుదీర్ఘ కాలం పాటు పని చేసిన విధి ఘోడ్గాంకర్ తెరకెక్కించనున్నారట. ఏవీఎస్ స్టూడియోస్ బ్యాన్స అభిషేక్ ఎస్ వ్యాస్ దీనిని నిర్మిస్తుండగా, ఈ ఏడాదే ఈ సినిమా షూటింగ్ పట్టాలెక్కనున్నట్లు సమాచారం. చిత్రంలో కృతి శెట్టిని ఒక సరికొత్త అవతార్లో చూపించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. ఇందులో నిజమెంత అనేది తెలియనప్పటికీ ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు మాత్రం తెలుగు, తమిళంలో కలిసిరాని అదృష్టం.. బాలీవుడ్లో అయినా కలిసొచ్చి సరైన హిట్ పడుతుందా? లేక నిరాశనే ఎదురవుతుందా? అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

నేచురల్ స్టార్తో జోడీ కట్టనున్న రుక్మిణి వసంత్!

టాలీవుడ్ నుంచి కోలీవుడ్ వరకు ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా మారిపోయారు కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్. ఇండస్ట్రీకి వచ్చిన తక్కువ కాలంలోనే తన అందం, అభినయంతో వరుస బ్లాక్ బస్టర్లు అందుకుంటూ దూసుకెళ్తున్న ఈ అమ్మడుకి ఇప్పుడు తెలుగులో మరో బంపర్ ఆఫర్ వచ్చినట్లు సోషల్ మీడియాలో పలు పోస్టులు చర్చనీయాంశంగా మారాయి. '96', 'మెయ్యళగన్' వంటి అద్భుతమైన భావోద్వేగ చిత్రాలను తెరకెక్కించిన ప్రముఖ దర్శకుడు ప్రేమ్ కుమార్ దర్శకత్వంలో నేచురల్ స్టార్ నాని హీరోగా ఒక కొత్త సినిమా తెరకెక్కబోతుండగా.. ఇందులో రుక్మిణి హీరోయిన్ గా ఎంపిక అయినట్లు టాక్. ఇది పూర్తిగా మనసుకు హత్తుకునే సున్నితమైన లవ్ స్టోరీ అని సమాచారం. ఈ చిత్రంలో రుక్మిణి పాత్ర చాలా బలంగా, ఎంతో ప్రాధాన్యతతో ఉండబోతుందట. ఆ పవర్ ఫుల్ పాత్ర కోసం మేకర్స్ రుక్మిణి వసంత్ ను ఖరారు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ సరసన 'డ్రాగన్' ప్రాజెక్ట్ లో నటిస్తున్న ఈ భామ ఖాతాలో.. ఇప్పుడు నాని సినిమా కూడా చేరడం విశేషం. ఏకంగా టాలీవుడ్ స్టార్ హీరోలతో వరుస సినిమాలు చేస్తూ దూసుకెళ్తున్న రుక్మిణి వసంత్ క్రేజ్ చూస్తుంటే తెలుగులో ఆమె హవా త్వరలోనే మరింత పెరగడం ఖాయంగా కనిపిస్తోంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No.New:3-88, Old : 3-22, Chandra Theatre, Gosala, Penamaluru Mandal, Krishna District,(AP),Pin -521151,
And Published at H.No.23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet Guntur(District) AP-522002. EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939.